జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 13 విశాఖపట్నం సోమవారం 27 సెప్టెంబరు 2021 8 పేజీలు వెల : 5.00


# అప్రమత్తంగా ఉండండి: జగన్



అమరావతి,సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: తుపాను హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర జిల్లా కలెక్టర్లను విపత్తు నిర్వహణ శాఖ అప్రమత్తం చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలోనే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధమయ్యాయి. గ్రామ, వార్డు సచివాలయాల్లోను కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి.

### సీఎం వైఎస్ జగన్‌కు ప్రధాని మోదీ ఫోన్

గులాబ్ తుఫాన్ నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితులపై ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ప్రధాని నరేంద్రమోదీ ఫోన్‌లో మాట్లాడారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అందరూ సురక్షితంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు.

# తీరానికి 110కి.మీ.ల దూరంలో 'గులాబ్'




విశాఖపట్నం, సెప్టెంబర్ 26 (ప్రజాపాలన బ్యూరో ) : గులాబ్ తుఫానుపై శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తం అయింది. జిల్లా వ్యాప్తంగా అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేసింది. సెలవులను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ రద్దు చేశారు.బంగాళాఖాతంలో ఏర్పడిన గులాబ్ తుఫాను గోపాల్ పూర్ కు తూర్పు ఆగ్నేయంగా 110 కిలోమీటర్ల దూరంలో, కళింగపట్నం కు తూర్పు వాయువ్యంగా 130 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల చేసిన బులిటెన్ విడుదల చేసింది. ఉత్తర ఆంధ్ర దక్షిణ ఒడిషా తీరప్రాంతంలో కళింగపట్నం గోపాల్ పూర్ మధ్య దాదాపు 95 కిలో మీటర్ల వేగం గాలులతో ఆదివారం అర్ధరాత్రి (మిగతా 2లో..)

## బహుజనుల....

# ఆర్థిక స్వాలంబనే స్నేహ మాక్స్ లక్ష్యం

### ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ వర్క్ షాప్‌లో డాక్టర్ కటికల శివభాగ్యారావు







విశాఖపట్నం, సెప్టెంబర్ 26, (ప్రజాపాలన బ్యూరో) :స్నేహ మాక్స్ సంస్థ బహుజనుల కోసం సోషల్ ఇంజనీరింగ్ సిస్టమ్ లో సేవలు అందిస్తుందని స్నేహ మాక్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఆన్నారు. ఆదివారం విశాఖలో పౌర గ్రంథాలయం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ కు వర్క్ షాప్ ఆన్ ఇనిస్టిట్యూన్ అండ్ ఎంప్లాయిమెంట్ అన్న అంశం పై ఒక రోజు సదస్సు జరిగింది. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథి గా డాక్టర్ శివ భాగ్యరావు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. స్నేహ గ్రూప్ సంస్థను ఏర్పాటు చేసి ఇరవై ఏళ్లు దాటాయి అన్నారు. ఈ సంస్థ అంచె లంచెలుగా ఎదుగుతూ అనేక ఇనిస్టిట్యూషన్స్ నెలకొల్పామన్నారు. స్నేహ మాక్స్ పెట్టి 12 సంవంత్సరాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ సంస్థలో 50 వేల కుటుంబాలు బాగాస్వామ్యంగా ఉన్నాయని తెలిపారు. 323 మంది ఉద్యోగులు ఇందులో పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 14న అంబేద్కర్ పుట్టినరోజు ను పురస్కరించుకొని 17 లక్షలు మంది బహుజన పిల్లలకు పుస్తకాలు, స్వీట్స్, వండ్లు వంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సదస్సు కు స్నేహ గ్రూప్ హెచ్. ఆర్. అండ్ అడ్మిన్, మాస్టర్ కీ న్యూస్ ఛానల్ డైరెక్టర్ పద్మశర్మ అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథి గా పారస్ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మీ హాజరు అయ్యారు. ఈ సదస్సు లో విశాఖపట్నం స్నేహ మాక్స్ లిమిటెడ్ (మిగతా 2లో..)

## ఇ.డిల సదస్సులో

## డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మీ



ఈ సదస్సు లో డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ స్నేహ మాక్స్ లో నెలకు 30 వేల రూపాయల సాలరీ తో ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ లు గా పనిచేయటానికి ముందుకు వచ్చిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. స్నేహ చారిటబుల్ ట్రస్ట్ నేడు స్నేహ టీవీ,అంబేడ్కర్ మాస్టర్ కీ టీవీ చానెల్, ప్రజాపాలన వంటి మీడియా సంస్థల సంస్థలతోపాటు మరో 16 సంస్థలు గా విస్తరించింది అన్నారు. పేద ప్రజలను అధిక వడ్డీల బారి నుండి విముక్తి చేసే గొప్ప సంకల్పం తో స్నేహ మాక్స్ సొసైటీ ఏర్పడిందని అన్నారు. 50 వేల కుటుంబాలకు..ముఖ్యంగా మహిళ లకు లోన్స్ ఇచ్చి ఆదు కోవటం జరుగుతుందని తెలిపారు..బహుజనుల కోసం ఏర్పాటు చేసిన ఈ స్నేహ బహుజన బ్యాంక్ ను 85 శాతం గా ఉన్న బహుజన ప్రజలకు మరింత చేరువ చెయ్యాలన్నదే కంపెనీ ప్రధాన లక్ష్యం అని వివరించారు. ఈ దృఢ సంకల్పం మేరకు30 వేల రూపాయల జీతం తో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ గా నియమించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఆచార్య శాంతయ్య, ఆచార్య బల్ల అప్పారావు, ప్రభాకర్, డైరెక్టర్స్ మాటూరి శ్రీనివాస రావు, అల్లాడి పున్నారావు, ఉండవల్లి శ్రీనివాసరావు, డాక్టర్ వెంకటేశ్వర రావు తదితరులు మాట్లాడారు.

## విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలలో...

# విప్లవాత్మకమైన మార్పులు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు అజయ్ కల్లం



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, (ప్రజాపాలన బ్యూరో ) :ఆంధ్రప్రదేశ్ లో గత రెండు సంవత్సరాల కాలంలో విద్య,వైద్యం, వ్యవసాయరంగాలలో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు అజేయ కల్లం, అన్నారు. ఆదివారం విశాఖపట్నంలో ని ఆంధ్ర యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ఆడిటోరియం లో నిర్వహించిన జనచైతన్యవేదిక ఉత్తరాంధ్ర ప్రాంతీయ సదస్సుకు అజయ్ కల్లం ముఖ్య అతిధి గా హాజరు అయ్యారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అజేయకల్లం ప్రసంగిస్తూ బహుముఖ కార్యక్రమాలతో విద్యారంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించామన్నారు. వైద్య రంగంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయని విధంగా వేలాది కోట్ల రూపాయలను వెచ్చించి ఆరోగ్య ప్రమాణాలను మెరుగు పర్చుకున్నామన్నారు. త్వరలో వెలిగొండ,పోలవరం ప్రాజెక్టు లను పూర్తి చేసుకోవడం ద్వారా వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించగలమని (మిగతా 2లో..)

# కేంద్రంలో పవన్ సినిమా ఆడదు: పేర్నినాని



అమరావతి, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి:జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై మంత్రి పేర్నినాని విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం థియేటర్లను మూసివేయించిందని పవన్ వ్యాఖ్యానించారని, ఏపీలో 1100 థియేటర్లు ఉంటే 800 థియేటర్లలో సినిమాలు ఆడుతున్నాయని చెప్పారు. తెలంగాణలో 519కి గానూ 413 థియేటర్లలో మాత్రమే సినిమాలు ఆడుతున్నాయన్నారు. తెలంగాణలో కంటే ఏపీలోనే సినీ నిర్మాతలకు ఎక్కువ షేర్ వస్తోందని పేర్కొన్నారు. సినీ ఇండస్ట్రీని ఏపీ ప్రభుత్వం ఏ విధంగా ఇబ్బందిపెట్టిందో పవన్ చెప్పాలి? అని మంత్రి ప్రశ్నించారు. పవన్‌కు కేంద్రంలో సినిమా లేదని.. అంతా సొల్లు చెబుతారని విమర్శించారు. టాక్సలు, జీఎస్టీ ఎందుకు కట్టాలని కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. తమ ప్రభుత్వం సినీ పరిశ్రమను ఏవిధంగా ఇబ్బంది పెట్టిందో పవన్ కల్యాణ్ చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. (మిగతా 2లో..)

## అక్టోబర్ 7 నుంచి

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు:టిటిడి



తిరుమల,సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: అక్టోబర్ 7వ తేదీ నుంచి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. కోవిడ్ ఆంక్షలు నేపథ్యంలో ఈ ఏటా బ్రహ్మోత్సవాలను ఏకాంతంగా టీటీడీ నిర్వహించనుంది. అక్టోబరు 5న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సేవను నిర్వహించనున్నారు.

వాహనసేవల వివరాలు...

అక్టోబర్ 6వ తేదీ సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ... సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు నిర్వహించనున్నారు. 7వ తేదీ సాయంత్రం ధ్వజారోహణం(మీనలగ్నం) నందు సాయంత్రం 5.10 నుండి 5.30 గంటల వరకు, అలాగే రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు... పెద్దశేష వాహనం, 8వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటలకు వరకు చిన్నశేష వాహనం, (మిగతా 2లో..)


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్















## బహుజనుల....
## ఆర్థిక స్వాలంబనే స్నేహ మాక్స్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సి. ఇ. వో. జి. మనోరంజన్, మాస్టర్ కీ న్యూస్ ఛానల్ డైరెక్టర్స్ మాటూరి శ్రీనివాస్ రావు, అల్లాడి పున్నారావు, ఉండవల్లి శ్రీనివాసరావు, టి. శాంతారావు, డాక్టర్ వెంకటేశ్వర రావు.పరాస్ అభిమానులు, స్నేహ మాక్స్ ఇ. డి లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్టోబర్ 7 నుంచి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి 7 నుండి 8 గంటల వరకు హంస వాహనం, 9వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటలకు వరకు సింహ వాహనం, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు స్నపనతిరుమంజనం, రాత్రి 7 నుండి 8 గంటల వరకు ముత్యపుపందిరి వాహనం, 10వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటలకు వరకు కల్పవృక్ష వాహనం, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు స్నపనతిరుమంజనం, రాత్రి 7 నుండి 8 గంటల వరకు సర్వభూపాల వాహనం కార్యక్రమాలు జరపనున్నారు. అలాగే 11వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటలకు వరకు మోహినీ అవతారం, రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు గరుడసేవ, 12వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటలకు వరకు హనుమంత వాహనం, సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథం బదులుగా సర్వభూపాల వాహనం, రాత్రి 7 నుండి 8 గంటల వరకు గజ వాహనం, 13వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటలకు వరకు సూర్యప్రభ వాహనం, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు స్నపన తిరుమంజనం, రాత్రి 7 నుండి 8 గంటల వరకు చంద్రప్రభ వాహనం, 14వ తేదీ ఉదయం 7.35 గంటలకు రథోత్సవానికి బదులుగా సర్వభూపాల వాహనం, రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వ వాహనంతో స్వామి వారీ వాహనసేవలు పూర్తి కానున్నాయి. 15వ తేదీ ఉదయం పల్లకీ ఉత్సవం మరియు తిరుచ్చి ఉత్సవం ఉదయం 6 నుండి 8 గంటల వరకు నిర్వహించనున్నారు. ఉదయం 8 నుండి 11 గంటల వరకు(అయిన మహల్‌లో) స్నపన తిరుమంజనం మరియు చక్రస్నానం, రాత్రి 8 నుండి 9 గంటల వరకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.

## విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలలో...
# విప్లవాత్మకమైన మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గతంలో రైతులు ఆత్మహత్యల ప్రధానకారణం వారు విద్య,వైద్యం పై అత్యధికంగా వ్యయం చేయడమే నని తెలిపారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సామాన్య ప్రజల అందరికీ మంచి విద్యను నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించడం గొప్ప పరిణామమన్నారు. జనచైతన్యవేదిక లాంటి బలమైన పౌర సంస్థలు ఏర్పడాలని తద్వారా సామాజిక రుగ్మతలపై రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించగలమన్నారు.రైతు భరోసా ఛానల్,కాల్ సెంటర్ల ద్వారా రైతులకు వ్యవసాయ పరిజ్ఞానాన్ని నేడు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఉన్నత విద్య స్వయంప్రతిపత్తి తో కొనసాగాలన్నారు. చిన్నచిన్న రైతులు తమ భూములను ఒకేచోట ఉండేటట్లు కృషి చేసి కమతాల సమీకరణ ద్వారా ఆధునిక వద్ధతులలో వ్యవసాయం చేయగలమన్నారు.సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ 2007వ సంవత్సరంలో ఏర్పడిన జనచైతన్యవేదిక గత 14 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ లో రక్త దాన శిబిరాలు నిర్వహించడం,ప్రజా సమస్యలపై సదస్సులు, సెమినార్ల ను నిర్వహించడం,మత్తు పానీయాల పై ప్రజలను జాగృతలను చేయడం, అక్షరాస్యత ఉద్యమం ద్వారా నిరక్షరాస్యుల లో అక్షర వెలుగులను అందించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అక్షరాస్యతలో ఆంధ్రప్రదేశ్ 32వ స్థానంలో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు-నేడు,ఫీజు రియంబర్స్మెంట్, జగనన్న అమ్మఒడి, వసతి దీవెన,జగనన్న గోరుముద్ద,జగనన్న కిట్స్ లాంటి పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ అక్షర ఆంధ్రప్రదేశ్ గా మారుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.పూర్వ ఉపకులపతి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్య వి.బాల మోహన్ దాస్ మాట్లాడుతూ విద్య, వైద్యాన్ని ప్రజలందరికీ ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.ఉన్నత విద్యలో పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.విద్యా రంగంలో ఉద్యోగ నియామకాలను వెంటనే పూర్తి చేయడం ద్వారా ఆధునిక విద్యను విద్యార్థినీ, విద్యార్థులకు అందించగలవన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్,డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ బి.సాంబశివారెడ్డి ప్రసంగిస్తూ గత రెండు సంవత్సరాల కాలంలో వైద్య రంగాలలో ఆంధ్రప్రదేశ్లో గణనీయమైన మార్పు వచ్చిందని వేలాది మంది సిబ్బందిని నియమించడం,16 వేల కోట్లకు పైగా ప్రభుత్వ వ్యయం చేయడం,కోవిడ్ ను ఆరోగ్యశ్రీ లో చేర్చడం,కోవిడ్ ను జయప్రదంగా ఎదుర్కోవడం,16 మెడికల్ కళాశాలలు,నర్సింగ్ కళాశాలలు ప్రారంభించడం ద్వారా ఆరోగ్య రంగం పురోగమిస్తుందన్నారు. 104,108 వాహనాలు,వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టం చేయడం శుభపరిణామమన్నారు. ంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో టూరిజం వ్యాప్తికి కృషి చేస్తామన్నారు.జీవీఎంసీ కమిషనర్ సృజన,ఐఏఎస్ ప్రసంగిస్తూ జన చైతన్య వేదిక లాంటి సంస్థలు సమాజంలో పేదవర్గాల అభివృద్ధి కోసం పాటుపడాలని,అజేయ కల్లం లాంటి నిజాయితీ గల అధికారులు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పూర్వ కులపతి ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయి ప్రసంగిస్తూ ఉత్తరాంధ్ర లో నీటి పారుదల ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని,ఉత్తరాంధ్ర వ్యవసాయ





పంటలకు సరైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని, గిరిజన ప్రాంతాల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేటట్లు ప్రయత్నించాలని కోరారు. పూర్వ కులపతి ఆదికవి నన్నయ యూనివర్సిటీ పసలపూడి జార్జి విక్టర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు గణనీయంగా పెరిగాయని మరింతగా పెంచాల్సిన అవసరం లేదన్నారు.ఏపీ ఈపీడీసీయల్ డైరెక్టర్ కె.రాజబాపయ్య ప్రసంగిస్తూ రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ను అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెరుగుతుందన్నారు. విశాఖ నగరంలో 750 కోట్లతో భూగర్భంలో విద్యుత్తు లైను లను ఏర్పాటు చేస్తున్నామని, శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం,ఉభయ గోదావరి జిల్లాలలో భూగర్భ విద్యుత్ లైన్లకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రతి గ్రామానికి 3 ఫేస్ విద్యుత్ ను అందించడానికి కృషి జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జనచైతన్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలీం మాలిక్,రాష్ట్ర కార్యదర్శి దుంపా కృష్ణారెడ్డి,ఏపీ జేఏసీ ప్రజా సంఘాల అధ్యక్షులు టి.జే రామారావు,క్రాంతి పిక్చర్స్ అధినేత ఎన్.వి రెడ్డి, ప్రొఫెసర్స్ యస్.రామిరెడ్డి, జాలాది రవి,బైరాగి రెడ్డి,ప్రజాసంఘాల నేతలు, మేధావులు పాల్గొని ప్రసంగించారు. రంగం ప్రజానాట్యమండలి రాజేష్ బృందం అభ్యుదయ గేయాలను ఆలపించి ఆలోచనలను రేకెత్తించారు. ఈ సదస్సు లో ప్రముఖ వైద్యులు డాక్టర్ కూన కోదండ రావు, ఆంధ్రా యూనివర్సిటీ, ప్రొఫెసర్లు,పరిశోధకులు, జన చైతన్య వేదిక కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## తీరానికి 110 కి.మీ.ల దూరంలో 'గులాబ్'

(మొదటి పేజీ తరువాయి)

తీరం దాటే అవకాశం ఉందని తెలియజేసింది. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని సూచించారు. తీరప్రాంతంలోని 12 మండలాల్లోని గ్రామ ప్రజలను, వరదలు సంభవించుటకు అవకాశం ఉన్న 19 మండలాల ప్రజలను మరింత అప్రమత్తం చేసారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరదలు రావచ్చని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కంట్రోల్ రూమ్ 08942 240557 ను ఏర్పాటు చేశారు.డివిజన్, మండల స్ధాయి కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు.ప్రత్యేక అధికారులను నియమించారు. 75 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు . ఆహార ధాన్యాలు, తాగు నీరు, జనరేటర్లు తదితర సామగ్రిని అనుసంధానం చేసారు. పునరావాస కేంద్రాల్లో చిన్నారులకు, వృద్ధులకు అవసరమగు పాలు, బిస్కెట్లు, రొట్టెలు తదితర ఆహార పదార్థాలు అందించుటకు అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2 జాతీయ విపత్తు నిర్వహణ బృందాలు,4 రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. రిస్క్యూ ఆపరేషన్లు చేయుకు నిపుణులను, అందుకు కావలసిన పరికరాలను సిద్ధం చేసారు. తాగు నీటి సమస్య సంభవిస్తే విద్యుత్ లేని సమయంలో డిజి సెట్లను ఉపయోగించి సమస్యను పరిష్కరించుటకు చర్యలు చేపట్టారు. రహదారులపై రవాణాకు అంతరాయం కలిగితే తక్షణం తొలగించుటకు జెసిబిలు, జెసిబి ఆపరేటర్లను సిద్ధం చేసారు. విద్యుత్ రంపాలు, ఇతర సామగ్రిని సిద్ధం చేసారు. విద్యుత్ స్ధంబాలు పడిపోవడం లేదా అంతరాయం కలిగితే తక్షణ పునరుద్ధరణకు ఏర్పాట్లు చేసారు. అవసరం మేరకు జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. పశువులను సురక్షితంగా ఉంచుటకు, వాటికి కావలసిన ఆహారం, మందులను అందించుటకు పశుసంవర్ధక శాఖకు బాధ్యతలను అప్పగించారు. వరదల పరిస్ధితిపై జలవనరుల శాఖను అప్రమత్తంగా చేసారు. అన్ని శాఖల అధికారులను సంప్రదించి తక్షణ చర్యలు చేపట్టుటకు ఫోన్ నంబర్లను కంట్రోల్ రూమ్ లో సిద్ధంగా ఉంచారు. విపత్తుల నిర్వహణ బృందాలను, పరికరాలను తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే చేరవేశామని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ తెలిపారు.కమ్యూనికేషన్ వ్యవస్థకు ఆటంకం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. కమ్యూనికేషన్ వ్యవస్ధకు ఆటంకం కలిగితే సహాయక చర్యలకు ఇబ్బందులు ఏర్పడతాయని భావిస్తూ సంబంధిత ఆపరేటర్లకు తగు సూచనలు, సలహాలు చేశారు.గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఆహార ధాన్యల లభ్యత సిద్ధం చేసారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ఎటువంటి పరిస్ధితుల్లోనూ చికిత్సకు ఆటంకం కలుగకుండా ఉండుటకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఆక్సిజన్ లభ్యత నిరంతరం ఉండుటకు ఏర్పాట్లు చేసారు. ఆసుపత్రుల్లో కొవిడ్ నిబంధనలు పాటిస్తూ వైద్యం అందించుటకు నిర్ణయించారు. అదేసమయంలో పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడమే కాకుండా తుఫాను అనంతర పరిస్థితులలో వైద్య సేవలు విస్తృత పరచుటకు చర్యలు చేపట్టారు. రైతులు తమ పంటలు నష్టపోకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తగిన సూచనలు సలహాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వరదలు వచ్చే ప్రాంతాలు, నీటమునిగే ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అవసరం మేరకు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని కలెక్టర్ కోరారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆయన అన్నారు. పునరావాస కేంద్రాల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయుటకు గల చర్యలు గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించుటకు, తాగునీటి సరఫరాకు, ఆహార ధాన్యాల సరఫరాకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని వాటికి అవసరమయ్యే ఇంధనాన్ని కూడా అందించుటకు పెట్రోల్ బంకులను అనుసంధానం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి నదులలో వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, చెరువులు, కాలువలు, నీటి గుంటల్లో వరద పరిస్థితులను తెలియజేసి ప్రజలు అప్రమత్తంగా ఉంచుటకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఒడిశా అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరద పరిస్థితులను అంచనా వేయాలని ఆయన పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్ నుండి కలెక్టర్ జిల్లా శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ తుఫాను పరిస్థితులను పర్యవేక్షించారు. మండలాల్లో జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్ పోలాకి మండలం సముద్ర తీర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను అప్రమత్తం చేసారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు జిల్లా కలెక్టర్ తోనూ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ విభాగం అధికారులతోనూ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు తగు సూచనలు సలహాలు అందించారు. ఆది వారం ఉదయం నుండి తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాటు చేసారు. పునరావాస కేంద్రాలకు తరలి రావాలని మంత్రులు, కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రిస్క్ తీసుకోరాదని పేర్కొన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం ఉండకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నదులు, వాగులు, వంకలు దాటుటకు ఎవరూ ప్రయత్నించవద్దని కలెక్టర్ కోరారు. ఎన్.డి.ఆర్.ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దిల్ బాగ్ సింగ్ జిల్లా కలెక్టర్ ను కలిసి తమ బృందాల వివరాలు అందించారు. గార, కవిటి లలో బృందాలను సిద్ధంగా ఉంచామని ఆయన వివరించారు.

## కేంద్రంలో పవన్ సినిమా ఆడదు: పేర్నినాని

(మొదటి పేజీ తరువాయి)

రిపబ్లిక్ ఇండియా కాబట్టే.. మీరు ఏం వాగినా చెల్లుతోందని మంత్రి పేర్నినాని వ్యాఖ్యానించారు. కోడికత్తి కేసును ఎన్ఐఏ విచారిస్తోందని, వివరాలు అమిత్‌షాను అడిగి తెలుసుకోండని సూచించారు. 'మా' ఎన్నికల్లో ఓట్ల కోసమే పవన్ తాపత్రయమన్నారు. వకీల్‌సాబ్ సినిమాకు ఏపీలో వచ్చిన నిర్మాతల షేర్ రూ.50 కోట్లపైనే అని తెలిపారు. వకీల్‌సాబ్ సినిమాకు తెలంగాణలో కంటే ఏపీలోనే ఎక్కువ షేర్ వచ్చిందన్నారు. పవన్‌కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే తాట తీస్తామని మంత్రి పేర్నినాని హెచ్చరించారు. రెండు చోట్లా ఓడిపోయినవాడు సన్నాసి కాదా? అని ఆయన ప్రశ్నించారు. తాను సన్నాసి అయితే.. పవన్ సన్నాసిన్నర అని మండిపడ్డారు. ప్రభుత్వంపై పవన్ అవాకులు, చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## పంట నష్టపోయాం.. ప్రభుత్వం డబ్బులు ఇవ్వడంలేదు

కృష్ణా: ఉంగుటూరు మండలం ఆముదాలపల్లి గ్రామ రైతులు ఆందోళనకు దిగారు. 2012 లో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సర్కారులో బుడమేరు కాలువకు తమ భూములు తీసుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు అభివృద్ధి కోసమని స్వచ్ఛందంగా తమ భూములు ఇచ్చామంటున్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా తమకు మాత్రం న్యాయం జరగడం లేదని వాపోతున్నారు. తొంభైమూడు మంది రైతుల వద్ద నుంచి పంట పొలాల్ని బుడమేరు కాలువ డెవలప్‌మెంట్ కోసం ఇరిగేషన్ అధికారులు తీసుకున్నారన్నారు. రాజధానికి ,నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ వద్దకు ఎన్ని సార్లు తిరిగిన ప్రయోజనం లేక పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు మొత్తం రావలసిన సొమ్ము రూ.6 కోట్ల 56 లక్షల ఇవ్వాల్సిందిగా రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు. పోలవరం కాలువకు ముందే డబ్బులు ఇచ్చి రైతుల వద్ద ఫలాలు తీసుకున్న ప్రభుత్వం మా విషయంలో ఎందుకు ఇలా చేస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. 2018 సంవత్సరంలో టోకెన్లు ఇచ్చి ఇరిగేషన్ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 9 సంవత్సరాల పంట నష్టపోయాం,ప్రభుత్వం డబ్బులు ఇవ్వడంలేదని ఆముదాలపల్లి రైతులు కంటతడిపెట్టారు.

## ఒకే చోట మంత్రి కొడాలి నాని, వంగవీటి రాధా



కృష్ణా: గుడివాడ వైసీపీ నాయకుడు పాలేటి చంటి మనుమడి జన్మదిన కార్యక్రమాల్లో పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని, టీడీపీ నాయకుడు వంగవీటి రాధా పాల్గొన్నారు. మంత్రి నాని, వంగవీటి రాధా పరస్పరం పలకరించుకుని స్నేహపూర్వకంగా మాట్లాడుకున్నారు. కార్యక్రమం జరుగుతున్న కే కన్వెన్షన్ గెస్ట్ హౌస్‌లో వీరిద్దరూ వ్యక్తిగతంగా మాట్లాడుకున్నారు. రాబోయే కాలంలో ఎమ్మెల్సీ ఇచ్చి, వైసీపీ ఉన్నత స్థాయి ప్రాధాన్యత ఇస్తామని ఇరువురు నాయకులు మాట్లాడుకున్నట్లు పార్టీ వర్గాల నుంచి సమాచారం.

# పర్యావరణ పరిరక్షణలో... ప్రజా చైతన్యమే కీలకం: ఉపరాష్ట్రపతి

**ఈ దిశగా ప్రభుత్వాలతోపాటు శాస్త్రవేత్తలు, పరిశోధకులు కృషిచేయాలి**
**వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా మరిన్ని పరిశోధనలను జరగాలి**
**సీఎస్ఐఆర్ 80వ వ్యవస్థాపకదినోత్సవ వేడుకల్లో ప్రసగించిన ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు**
**కరోనాకు టీకా తీసుకురావడంలో అహోరాత్రులు శ్రమించిన శాస్త్రవేత్తలు, వైద్యులు, పరిశోధలకులకు ప్రశంసలు**
**వినూత్న ప్రయోగాలపై యువతలో ఆసక్తి పెరుగుతుండటాన్ని అభినందించిన ఉపరాష్ట్రపతి**
**మానవాళి సౌకర్యవంతమైన జీవితం, వారి శ్రేయస్సే పరిశోధనల అంతిమ లక్ష్యం కావాలని సూచన**




న్యూఢిల్లీ, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు జీవనానుకూల పరిస్థితులను కల్పించేందుకు వీలుంటుందని భారత గౌరవ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఇంతటి విలువైన పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా ప్రజలను చైతన్య పరిచే విషయంలో ప్రభుత్వాలు చేస్తున్న కృషితోపాటు శాస్త్రవేత్తలు, పరిశోధకులు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఆదివారం సీఎస్ఐఆర్ (శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన మండలి) 80వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంతోపాటు పర్యావరణం, కాలుష్యం, వివిధ ఆరోగ్య సమస్యల పరిష్కారం తదితర అంశాల్లో సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు, ప్రయోగశాలలు పోషిస్తున్న పాత్రను అభినందించారు. ఈ దిశగా మరింత కృషి జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. శాస్త్రవేత్తలు ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ రంగం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కారాలు కనుగొనేదిశగా కృషిచేయాలన్న ఉపరాష్ట్రపతి, ఈ దిశగా యువ శాస్త్రవేత్తలు వినూత్నమైన ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. కరోనా ప్రపంచానికి కనిపించిన ఒక సమస్యేనన్న ఉపరాష్ట్రపతి, ఇలాంటి ఎన్నో సమస్యలు, సవాళ్లు సమాజం ముందున్నాయన్నారు. ప్రతి సీఎస్ఐఆర్ ప్రయోగశాల సరికొత్త పరిష్కారంతో ముందుకు రావాలని ఆయన సూచించారు. అంతరిక్షం, అణుశక్తి, సముద్ర విజ్ఞానం, రక్షణ పరిశోధన తదితర అంశాల్లో భారతదేశం ఎంతో ప్రగతిని సాధిస్తోందన్న ఆయన, ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న ఈ సందర్భంలో ఆయా రంగాలతోపాటు విశ్వమానవాళికి మేలుచేసే మరిన్ని పరిశోధనలపై దష్టిసారించడం ద్వారా ప్రపంచ పరిశోధనారంగంలో భారతదేశాన్ని మొదటిస్థానంలో నిలపాలన్నారు. కరోనా మహమ్మారిని ఎదుర్కొనడంలో సీఎస్ఐఆర్ సహా భారతీయ శాస్త్రవేత్తలు చూపిన చొరవ కారణంగానే భారతదేశం పెను ప్రభావం నుంచి బయటపడిందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువ శాస్త్రవేత్తలు, సీఎస్ఐఆర్ ఇన్నొవేషన్ అవార్డ్స్ ఫర్ స్కూల్ చిల్డ్రన్ సహా వివిధ విభాగాల్లో అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో మహిళల సంఖ్య గణనీయంగా ఉండటాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మహిళలను ప్రోత్సహిస్తే పరిశోధన రంగంలో మరిన్ని అద్భుతాలు సృష్టించగలరని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. మానవాళి శ్రేయస్సు, సౌకర్యవంతమైన జీవితమే పరిశోధనల అంతిమ లక్ష్యం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, కేంద్ర ప్రభుత్వ ప్రధాన విజ్ఞాన సలహాదారు డాక్టర్ విజయ్ రాఘవన్, సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ శేఖర్ మాండే, సీఎస్ఐఆర్ హెడ్ హెచ్ఆర్డీజీ డాక్టర్ అంజన్ రేతోపాటు శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు ప్రత్యక్షంగా, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సీఎస్ఐఆర్ కేంద్రాలనుంచి అంతర్జాల వేదిక ద్వారా పాల్గొన్నారు.

## భారత్ బంద్ కు ప్రతి ఒక్కరూ సహకరించండి: అఖిల పక్షం



నరసరావుపేట, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట సీపీఐ కార్యాలయంలో ఆదివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం ఈ నెల 27 న జరిగే భారత్ బంద్ పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ లో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని దేశ వ్యాప్తంగా షుమారు ఐదు వందల రైతు సంఘాలు మద్దతుగా నిలిచి భారత్ బంద్ పిలుపునిచ్చారని, మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని,కార్మిక చట్టాలను కాపాడాలని,దేశ సంపదను కాపాడాలని, ప్రభుత్వ సంస్థలను రక్షించు కుందమని, నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని భారత్ బంద్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు,అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు నాగేశ్వరరావు, సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యస్ కె. జిలానిమాలిక్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి. శివకుమారి,సీపీఐ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు, సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ శిలార్ మసూద్, నరసరావుపేట ఏరియా సీపీఐ కార్యదర్శి ఉప్పలపాడు రంగయ్య, నరసరావుపేట ఏరియా ఏఐటీయూసీ కార్యదర్శి వైధన వెంకట్, ప్రజా నాట్యమండలి నరసరావుపేట కార్యదర్శి షేక్.చిన్న జాన్ సైదా, ఏఐటీయూసీ నాయకులు రాజు, ఎం.ఐ.ఎం జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి, బి.ఎస్.పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుదాల బాబురావు,టీడీపి మైనార్టీ నాయకులు వలి, సీపీఐ,సీపీఎం, ఎంఐఎం,తెలుగుదేశం,జేఏసీ, బి.ఎస్.పి. వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మమత నియోజకవర్గం ఓటరుగా పీకే పేరు నమోదు

కోల్‌కతా: ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పశ్చిమ బెంగాల్‌లోని భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఓటరుగా తన పేరు నమోదు చేసుకున్నారు. భవానీపూర్ అసెంబ్లీకి ఈనెల 30న ఉపఎన్నిక జరగనుండటం, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ నియోజకవర్గం నుంచి టీఎంసీ అభ్యర్థిగా పోటీ చేస్తుండటం విశేషం. ఇటీవల బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల విడుదలకు ముందే జనవరి–ఏప్రిల్ మధ్యలో ప్రశాంత్ కిషోర్ తన పేరు నమోదు చేసుకున్నారు. టీఎంసీ తరఫున అసెంబ్లీ ఎన్నికల వ్యూహకర్తగా పీకే ఇటీవల వరకూ పనిచేయ గా, టీఎంసీ ఘన విజయం సాధిం చింది. ఈ క్రమంలోనే ఆయన ఓట ంగా పేరు నమోదు చేసుకోవ డంతో ఓటర్ల జాబితాలో ఆయన పేరు నమోదైంది. దీంతో త్వరలోనే ఆయన రాజకీయాల్లోకి రాబోతున్నా రనే ఊహాగానాలకు బలం చేకూరింది.



శ్రీకాకుళం జిల్లాలో గులాబ్ తుఫాన్ తీరం దాటునున్న నేపథ్యంలో తుఫాన్ ధాటికి మందస పోలీసు స్టేషన్ పరిధిలో గంగువాడ గ్రామంలో రహదారి మార్గంలో నేలా కురుగిన వృక్షాలు,చెట్లు కొమ్మలను తొలిగించి సహాయక చర్యలు చేపట్టితున్న విపత్తు ప్రతిస్పందన దళ సిబ్బంది,పోలీసు అధికారులు,సిబ్బంది.



ఇచ్ఛాపురం మండలం డొంకూరు గ్రామ ప్రజలను తుఫాను రక్షిత కేంద్రంలోకి తరలించిన దృశ్యం.

# పలాస నియోజకవర్గంలో ఆరుగురు మత్స్యకారులు గల్లంతు..

**మంచినీళ్ళపేట గ్రామానికి చెందిన ఆరుగురు మత్స్యకారులు గల్లంతు**
**తుఫాన్ తీవ్రతరం కావడంతో సముద్రంలో అలజడుల**
**తాటికి బోటుపై నుండి బోల్తాపడిన మత్స్యకారులు**
**అధికారులతో మాట్లాడిన రాష్ట్ర మంత్రి డాక్టర్**
**సీదిరి అప్పలరాజు – గాలింపు చర్యలు ముమ్మరం చేసేందుకు ఏర్పాట్లు**





పలాస సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: నియోజకర్గం మంచినీళ్ల పేట గ్రామానికి చెందిన ఆరుగురు మత్స్యకారులు వంక నాయకన్న, వంక చిరంజీవి, పిట్ట హేమారావు, కొండ బీమారావు, ఎలుకల పాపారావు, బుంగ మోహన్ రావు, లు గడిచిన రెండు రోజులు క్రితం కొత్త బోట్ కొనేందుకు ఒరిస్సా వెళ్లారు, అక్కడ బోట్ కొనుక్కొని సముద్రమార్గం ద్వారా మంచినీళ్ళపేట వస్తుండగా ఈరోజు మధ్యాహ్నం అక్కుపల్లి సముద్ర ప్రాంత సరిహద్దుల్లో తుఫాన్ కారణంగా తీవ్ర అలజడులకు లోనై బోట్ అదుపుతప్పడంతో ఐదుగురు బోట్ నుండి సముద్రంలోకి పడిపోయారు,




ఈ విషయాన్ని అదే బోటులో ఉన్న మరొక వ్యక్తి పిట్ట హేమారావు జరిగిన సంఘటనను గ్రామస్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందజేసాడు, అయితే ప్రస్తుతం అతని ఆచూకీ కూడా తెలియడం లేదని ఫోన్ రింగ్ అవుతున్నప్పటికీ ఆయన స్వీకరించడం లేదని ఆయన ఆచూకీ తెలియాల్సి ఉందని గ్రామస్థులు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారి దృష్టికి తీసుకొనివచ్చారు, తక్షణమే స్పందించిన మంత్రి, విపత్తుల నిర్వహణ, ఫిషరీస్ కమిషనర్, నేవీ అధికారుల దృష్టికి సమస్యను ఫోన్ ద్వారా వివరించి తక్షణ చర్యలు కొరకు చర్చించారు, తుఫాన్ కారణంగా ఎవరికి సముద్రంలోకి వెళ్లేందుకు అనుమతి లేని కారణంగా నేవీ బృందాలతో చర్చించి హెలికాప్టర్ ద్వారా గాలింపు చర్యలు చేపట్టేందుకు సాధ్యాసాదాలు పరిశీలుస్తున్నారు.

## ఆర్ధిక సహాయం జేసిన అమరా



కావలి సెప్టెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి :పట్టణంలోని క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బైసాని మాధవీలతకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం డాక్టర్ మనోహర్ బాబు హాస్పిటల్ వద్ద , కనుమర్లపూడి నారాయణ చేతుల మీదుగా బైసాని మాధవీలత కుమారుడు సుమంత్ కు అందజేశారు. మామిడి రామకృష్ణ ,చీదేళ్ల కిషోర్ గుప్తా ,పెట్టగాని రమేష్ ,గాథంశెట్టి మధు ,ఓరిగంటి రామకృష్ణ సహకరించిన ఆర్యవైశ్య బృందానికి అమరా వేదగిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకాటి మాల్యాద్రి ,గుర్రం వెంకటేశ్వర్లు ,నవీన్ కుమార్ ,ఓలేటి రాము ,విశ్వనాధుని బాజీరావ్ ,బొగ్గవరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 27, సెప్టెంబరు 2021

# సంక్షోభానికి రాజకీయ స్పందన

రాజకీయపార్టీలు తమ చారిత్రక బాధ్యతగా ఒక ప్రత్యామ్నాయ సంక్షేమ కేంద్రిత ప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు రూపకల్పన చేయగలవా అన్నది ప్రశ్నార్థకమే. ఈ జరూరు కర్తవ్యాన్ని అవి నిర్వహించకపోతే రైతాంగం, శ్రామికులు, యువత, పేద ప్రజలు ఏ ప్రత్యామ్నాయాన్ని ముందుకు తెస్తారన్నది భారతచరిత్ర ఎదురుచూస్తున్న ప్రశ్న. చరిత్రలో ప్రజల సృజనాత్మక పాత్రను మనం తక్కువ అంచనా వేయలేము. భారత్‌లో సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనా అమలై మూడు దశాబ్దాలు దాటుతున్నది. ఇప్పుడు అది ఇంకా తీవ్రతను సంతరించుకుంది. స్వాతంత్ర్యం తర్వాత మొదటి మూడు దశాబ్దాలు ప్రజా సంక్షేమం దృష్ట్యా కొంతవరకు విధాన నిర్ణయాలు జరిగేవి. దేశంలో పెట్టుబడి, మార్కెట్ తమ విస్తరణ కోసం కూడా రాజ్యవ్యవస్థ మీద ఆధారపడడం వల్ల రాజ్యం విద్య, వైద్యం, రవాణా, కమ్యూనికేషన్స్, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ వంటి అన్ని రంగాల–లోనూ బొగ్గు, ఇనుము లాంటి కీలక ముడిపదార్థాల పెంపుదలల్లోనూ చొరవ తీసుకొని ఆర్థికాభివృద్ధికి దోహదపడింది. దీనినే చాలా మంది 'సోషలిస్టు అభివృద్ధి నమూనా'గా కూడా పరిగణించారు. వ్యవసాయరంగంలో కూడా భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని, దాంతో పాటు విద్యుత్ ఉత్పత్తి లాంటి బాధ్యతలను ప్రభుత్వం చేపట్టింది. అయితే భూసంస్కరణలను నిర్లక్ష్యం చేసింది. వాటితో సమకూరగల దీర్ఘకాలిక ప్రయోజనాలను పట్టించుకోలేదు. అభివృద్ధి చెందిన కొన్ని దేశాలు భూసంస్కరణలతోనే అభివృద్ధిని సాధించాయి. అందుకే మన ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేపట్టినా వృద్ధి రేటు 2.5 శాతం దాటలేదు. రానురాను దేశం వేగంగా అభివృద్ధి చెందడం లేదని ఒకవైపు, అలాగే సమాజంలో ముఖ్యంగా యువతకు తగినన్ని అవకాశాలు రావడం లేదని మరోవైపు అసంతృప్తి పెరిగిన మాట కూడా వాస్తవం. 1980లలో అభివృద్ధి దిశను అందుకోసం మార్చాలని పెట్టుబడిని ప్రోత్సహించాలనే ఆలోచనలు ప్రారంభం కావడంతో దేశీయ మార్కెట్‌ను, అంతర్జాతీయ మార్కెట్‌తో ముడివేస్తే వృద్ధి పుంజుకుంటుందని భావించారు. దిశ మార్చడంతో 1980లలో వృద్ధిరేటు దాదాపు 5.6 శాతానికి చేరుకుంది. వృద్ధిరేటు పెరిగిన దశాబ్దంలోనే దేశీయ ఆర్థికవ్యవస్థ 'చెల్లింపుల తారతమ్యం' (బ్యాలన్స్ ఆఫ్ పేమెంట్స్) సంక్షోభంలో పడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ తన విశ్వసనీయతను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ సంక్షోభాన్ని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ వైవి రెడ్డి తన ఆత్మకథలో బాగా వివరించారు. రిజర్వ్‌బ్యాంక్‌లో నిలువ ఉన్న బంగారాన్ని అంతర్జాతీయ మార్కెట్‌కు తరలించవలసి వచ్చింది. ఈ సంక్షోభానికి మూలకారణాలను వెతికే బదులు పెట్టుబడిదారీ అభివృద్ధి తప్ప వేరే మార్గం లేదని, దేశంలో తగినంత పెట్టుబడి లేనందున అంతర్జాతీయ పెట్టుబడిని ఆహ్వానించాలని భావించి అంతకుముందు దేశీయ పెట్టుబడికి ఉన్న రక్షణలన్నింటినీ తొలగిస్తూ వచ్చారు. అంతర్జాతీయ ద్రవ్యసంస్థల నుంచి భారీగా రుణాలు తీసుకున్నారు. ఈ రుణాలు చాలా షరతులు పెట్టి ఇచ్చినవి. ఈ షరతుల వల్ల అన్ని రంగాలని ప్రైవేటుకు, అంటే మార్కెట్‌కు అప్పచెప్పాలని ఒత్తిడి పెరగడంతో మొదట్లో మూడు దశాబ్దాలు దేశం నిర్మించుకున్న భిన్న రంగాలను ప్రైవేటుకు అప్ప చెప్పారు. వీటితో బాటు సేవారంగం విద్య, వైద్యం, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, టెలికమ్యూనికేషన్ రంగాలలో ప్రైవేటు పెట్టుబడిని ప్రోత్సహించారు. ఆ ప్రక్రియ ఎక్కడా ఆగే సూచనలు కన్పించడం లేదు. 1990లలో పీవీ నరసింహారావు ప్రోత్సహించిన ఈ కార్పొరేటీకరణ 21 శతాబ్దంలో వేగాన్ని పుంజుకుంది. 2004 నుండి 2014 మధ్య దశాబ్దకాలం మార్కెట్‌కు విపరీతమైన స్వేచ్ఛ కల్పించడమే కాక, రాజ్యం మార్కెట్‌కు కావలసిన సదుపాయాలు కల్పిస్తూ, చట్టాలను దానికి అనుకూలంగా మారుస్తూ వచ్చింది. అయినా ఇంకా వేగం పెంచాలని, ప్రభుత్వంలో అవినీతి పెరిగి సత్వర పెరుగుదలకు అడ్డుపడుతున్నదని ఒక అవినీతి వ్యతిరేక ఉద్యమమే జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మీద కార్పొరేట్‌లు మూకుమ్మడి దాడి చేయడంతో 2014లో కాంగ్రెస్ ఓడిపోయింది. కాంగ్రెస్ స్థానంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఓటమిని సమగ్రంగా ఎవ్వరూ విశ్లేషించలేదు. ఆ పార్టీకి ప్రజలు వ్యతిరేకంగా ఓటు వేయడాన్ని లోతుగా గమనిస్తే, సంక్షేమం నుంచి రాజ్యం తప్పుకోవడంతో దేశంలో పెరిగిన అసంతృప్తి దాని ఓటమికి ఒక బలమైన కారణమని భావించవచ్చు. దీనికి తోడు ఈ అభివృద్ధిలో అసమానతలు విపరీతంగా పెరగడం ఒక అనివార్య పర్యవసానం. కాంగ్రెస్ కొన్ని ప్రజానుకూలమైన చట్టాల ద్వారా విద్యాహక్కు కల్పించి గ్రామీణ ఉపాధి పథకం వంటివి అమలు చేసినా ఆ పార్టీ కార్పొరేట్ ప్రచార హోరును తట్టుకుని వాటి గురించి ఎన్నికలలో ప్రచారం చేసుకోలేకపోయింది. అంతేకాక కార్పొరేట్ పెట్టుబడితో పుంజుకున్న ఎలక్ట్రానిక్ మీడియా విపరీతంగా విస్తరించి రాజకీయ ప్రచారాన్ని ఒక కొత్తస్థాయికి తీసుకెళ్లింది. కార్పొరేటు రంగం తన లాభాల వేటలో వ్యవసాయ రంగాన్ని వదులుకోదు. కార్పొరేట్ల ప్రవేశాన్ని, దాని పర్యవసానాన్ని ఈ దేశ రైతాంగం బాగానే పసిగట్టారు. రైతాంగ ప్రతిఘటన రానురాను అందరినీ ఆశ్చర్యపరచే స్థాయికి చేరుకుంది. పాశ్చాత్యదేశాలలో వ్యవసాయ కార్పొరేటీకరణ చాలా సునాయసంగా జరిగింది. కాని మనదేశంలో సగం జనాభా ఆధారపడ్డ వ్యవసాయరంగ పరిస్థితి భిన్నమైంది. అందుకే రైతాంగం కార్పొరేట్ అభివృద్ధి నమూనా మూలాలను ప్రశ్నిస్తోంది. రాజకీయపార్టీలు ఏవీ కూడా ఈ సాహసాన్ని చేయలేకపోయాయి. అందుకే మొదటి నుంచి రైతాంగం అన్ని రాజకీయపార్టీలను చాలా దూరంగా ఉంచింది. ఒక వైపు రైతాంగం ప్రతిఘటన తీవ్రతరమవుతున్న సందర్భంలోనే కేంద్రప్రభుత్వం అన్ని ప్రభుత్వరంగ సంస్థలను మార్కెట్‌లో దాదాపు అమ్మకానికి పెట్టింది. ఐదారు దశాబ్దాలుగా ఈ దేశ కార్మికులు, ఇంజనీర్లు, ఇతర నిపుణులు తమ శక్తిని ధారవోసి నిర్మించుకున్న సంస్థలు అవి. లక్షలాది మందికి అవకాశాలు కల్పించి దేశ సంపదను, ప్రజా సంక్షేమాన్ని పెంచిన సంస్థలు అవి. వాటిని ఇంత నిర్దాక్షిణ్యంగా అమ్మడం కార్పొరేటీకరణ కీలక దశే కావచ్చు, కానీ దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. బలహీనవర్గాల యువతకు రిజర్వేషన్ల ద్వారా సామాజికన్యాయాన్ని అందించి, ప్రజా సంక్షేమానికి తోడ్పడ్డ ఈ సంస్థలను మార్కెట్‌కు అప్పచెపితే ఇప్పటిదాకా కొంతైనా న్యాయం పొందిన బలహీనవర్గాల పరిస్థితి ఏమిటి? సంక్షేమభావన ఏమైనట్టు? ఇదీ, ఈ నెల 27న భారత్‌బంద్‌కు ఉన్న చారిత్రక నేపథ్యం. ఇంతకాలంగా దాదాపు ఏమి చేయాలో తోచని పరిస్థితిలో ఉన్న రాజకీయపార్టీలు తమలో ఎన్ని అంతర్గత విభేధాలు, వైరుధ్యాలు ఉన్నా వాటిని పక్కకు పెట్టి పందొమ్మిది పార్టీలు కలసి ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. తెలంగాణలో ఎనిమిది పార్టీలు కలిసి ప్రతిఘటనకు పిలుపునిచ్చాయి. వాళ్లు ఇలా కలవడమన్నది సమాజ ఒత్తిడి వల్లే అని భావించాలి. ముఖ్యంగా రైతాంగం, అలాగే ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, దీనితో బాటు దాదాపు మూడున్నర కోట్ల మంది చదువుకున్న నిరుద్యోగులు ఈ చలనానికి మరో కారణం. కరోనా వైరస్ గత జబ్బుల్లా కాక ప్రతి మనిషిని భయపెట్టింది. రాజ్యం వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు ఎదుర్కొన్న భయానక అనుభవం మళ్లీ చరిత్రలో ఎప్పుడూ పునరావృత్తం కాకూడదు. లక్షల మంది చనిపోయారు. ఆరోగ్యానికి ఒక భద్రత కల్పించే వాతావరణమే లేదు. ఇంత తీవ్ర ఆర్థిక అసమానతలు ఉన్న దేశంలో ఇలాంటి భయంకరమైన ఆరోగ్య సమస్యకు, కార్పొరేట్ సంస్థలు ఏమీ చేయలేకపోయాయి. చేయాలనే సంకల్పం కూడా వాళ్ళకు లేదు. ప్రధానమంత్రి లాక్‌డౌన్ ప్రకటిస్తే కార్మికులు పడ్డ కష్టాలను కళ్ళారా చూశాం. రాజ్యం తన పాత్రను కుదించుకోవడం వల్ల ఒక నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. సమాజం మొత్తం ఒక దుఃఖమయ అనుభవంలో నుంచి ప్రయాణిస్తున్న సందర్భంలో ఈ అసంతృప్తి రాజకీయపార్టీలను ఒక దగ్గరకు తీసుకువచ్చింది. ఒకరకంగా రాజకీయపార్టీలు ఇప్పుడు దేశంలో నెలకొన్న పరిస్థితికి స్పందనగా ఈ 'భారత్ బంద్'కు పిలుపునిచ్చాయి. ఈ మార్పు ఆహ్వానించవలసిందే. కాని రాజకీయపార్టీలు తమ చారిత్రక బాధ్యతగా ఒక ప్రత్యామ్నాయ సంక్షేమ కేంద్రిత ప్రజాస్వామ్య అభివృద్ధి నమూనాకు రూపకల్పన చేయగలవా అన్నది ప్రశ్నార్థకమే. అత్యవసరమైన ఈ పాత్రను అవి నిర్వహించకపోతే రైతాంగం, శ్రామికులు, యువత, పేద ప్రజలు ఏ ప్రత్యామ్నాయాన్ని ముందుకు తెస్తారన్నది భారత చరిత్ర ఎదురుచూస్తున్న ప్రశ్న. చరిత్రలో ప్రజల సృజనాత్మక పాత్రను మనం తక్కువ అంచనా వేయలేము.



## చిదిమేస్తున్నారు ...

చట్టాలు చతికిలబడుతున్నాయా
కొత్త చట్టాలు అక్కరకు రాకున్నాయా
తాగిన మైకం ముసుగు వేసుకుంటున్నారా
చాక్లెట్ ఆశకు ప్రాణం, మానం బలి ఇస్తున్నారా
బయట పడేవి కొన్నే అయితే
జరిగే ఘోరాలకు
అడ్డుకట్ట వేయలేమా
మృగాల ఉన్మాదానికి
ఫుల్‌స్టాప్ పెట్టే నాథుడే లేడా
కఠిన శిక్షలు అమలు చేయలేమా
భారతీయులకు ఈ మకిలం
అంటుజాడ్యమే కాదా
అభం శుభం తెలియని చిన్నారుల
చుట్టూ తెలియని మాయ పొర ఒకటి
ఆవరించి ఉన్న నరకం
పద్మవ్యూహంలో పసికందులు
సమిధలు అవుతున్నా
పాలితుల కంటి తుడుపు చర్యలు
నామ్ కే వాస్తేనా
జాలి, దయ చూపొద్దు సారూ
జీవితాంతం జైలే వాళ్లకి తగిన శిక్ష
మారితీరుతారా సరి... మారని మృగాలకు
అండమాన్ జైలు జీవిత ఖైదు విధించండి
చిదిమేసేవాళ్ళను చీల్చి చెండాడాలి
తప్పు చేసిన భయంతో రోజురోజుకు
పదే పదే తలుచుకుని కుళ్ళి కుళ్ళి చావాలి.

# మేధావుల్లోనూ అవగాహనారాహిత్యమా!

వార్తలలో ఘటనలు, విశేషాలు ఉన్నప్పుడు కాస్త భావస్ఫోరకంగా చెప్పవచ్చు. కానీ తామే సంచలనాన్ని సృష్టిస్తున్నట్లు వార్తలను ప్రజల ముందుంచడం, వార్తావిశేషాల కార్యక్రమాలను రూపొందించడం వంటి పనులు టీఆర్పీ రేటింగ్‌కు ఉపయోగపడతాయని భావిస్తున్నవారు భాషకు జరిగే నష్టాన్ని తెలుసుకోవడం లేదు. తెలుగు భాష పట్ల ప్రభుత్వానికి, తెలుగు సమాజానికి బాధ్యత ఉన్నట్లే పత్రికల వారికీ, దృశ్యమాధ్యమాల వారికీ బాధ్యత ఉంది. దాన్ని ఛానెళ్ళు విస్మరించకూడదు. ఈనెల 12వ తేదీన 'భాషానిష్ఠలేని తెలుగు ఛానళ్ళ' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో రాసిన వ్యాసానికి ప్రతివాదంగా గోవిందరాజు చక్రధర్ వ్యాసం 19వ తేదీన వచ్చింది. నేటి ఛానళ్ళలో ఇంగ్లీషుమయంగా వస్తున్న వార్తలను, వాటిని నాటకీయంగా, ప్రదర్శనాత్మకంగా అందించడాన్ని ఆయన సమర్థించారు. ఈ దృష్ట్యా ఆయన ఆలోచనలపై తిరిగి రాయవలసిన అవసరం ఏర్పడింది. కోస్తాఆంధ్ర ప్రాంతపు మాండలిక భాష ప్రామాణిక భాష ఎందుకు అయిందో ఇతర మాండలికాలు ఎందుకు కాలేదో చక్రధర్ సరిగ్గానే అంచనా వేశారు. అయితే ఇటీవలి కాలంలో తెలుగు ఛానళ్లలో భాష పట్ల శ్రద్ధ చూపకపోవడం వార్తారచన, వార్తా నివేదనలో విచ్చలవిడిగా అవసరానికి మించి ఇంగ్లీషు వినియోగించడం, అదే ఫేషన్ అనుకునేలా వార్తలను, ఇతర కార్యక్రమాలను యాంకరీమణులు వీక్షకులముందు ప్రదర్శించడం ఆయనకు సమర్థనీయంగా ఎందుకు అనిపించిందో ఆశ్చర్యంగా ఉంది. ఇటీవలి కాలంలో మాధ్యమాలలో కనబడుతున్న భాషా అశ్రద్ధ వల్ల తెలుగుకు రాబోయే ప్రమాదం గురించి కానీ, నేటి భాషాచాలనం పరిస్థితి గురించి కానీ చక్రధర్‌కు అర్థం కాలేదని స్పష్టంగా తెలుస్తోంది. ఈ సందర్భంగా సామాజిక భాషాశాస్త్రం చెప్పే కొన్ని ఆలోచనలను ఇక్కడ ప్రస్తావించాలి. ఏ భాషకు కూడా అంతర్గతంగా గొప్ప, తక్కువ అనే విలువలు ఉండవు. మనుషులు లేదా ఆయా సమాజాలే ఆయా భాషలకు విలువలను తెస్తాయి, ఆపాదిస్తాయి. పైన చక్రధర్ చెప్పిన ప్రామాణిక భాషగా ఒక మాండలికం కావడం, మరొకటి కాకపోవడం అలాంటిదే. రెండు భాషాసమాజాలు ఒక చోట కలిసి జీవించేటప్పుడు ఆ రెండు భాషల పదాలు కలిసిపోతాయి. భారతీయ భాషలలోని ఒక భాష పదాలు మరొక భాషలో ఉండడానికి కారణం ఇదే. కానీ ఇంగ్లీషు పదాలు చేరడానికి భిన్నమైన చరిత్ర ఉంది. ఇక్కడ ఇంగ్లీషు ప్రజలు మనతో కలిసి నివసించలేదు. ఇక్కడికి వచ్చిన అధికారుల ద్వారా అది అధికార భాషగా ఎన్నో దశాబ్దాలు ఉండడం వల్ల, ఇంగ్లీషు చదువుల వల్ల విద్యావంతుల భాషలో అది చేరింది. రేడియో మాధ్యమం, పత్రికల ద్వారా ఐదారు దశాబ్దాల క్రితమే ఇంగ్లీషు పదాలు తెలుగులో చేరాయి. తెలుగులో ప్రజల వ్యవహారంలో స్థిరపడిన ఇంగ్లీషు పదాలతో కలిపి వార్తలు చెప్పవద్దని, ప్రసారం చేయవద్దని నేను కానీ మరొకరు కానీ చెప్పడం లేదు. కానీ టీవీ మాధ్యమంలో ఇలా ప్రజల వ్యవహారానికి మాత్రమే పరిమితమై వార్తలు రూపొందడంలేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో కొత్త సాంకేతిక విజ్ఞానం కొత్త ప్రసారసాధనాల ద్వారా అతివేగంగా వార్తలు అందడం కారణంగా ప్రతిరోజు కొన్ని వందల ఇంగ్లీషుపదాలు అంతర్జాతీయ సమాజం నుంచి తెలుగు ఇతర భారతీయ భాషలలోనికి వస్తున్నాయి. ఒక ఉదాహరణ చూద్దాం. కరోనా వచ్చింది. కరోనా చుట్టూ ఎంతో పదజాలం ఇంగ్లీషు నుంచి ఇతర భారతీయ భాషలలోకి వచ్చింది. కరోనా అనేది ఒక జబ్బుపేరు. దాన్ని అలాగే వాడదాం. కానీ ఐసోలేషన్, హోమ్ ఐసోలేషన్, క్వారంటైన్, వ్యాక్సినేషన్, వ్యాక్సిన్, మ్యుటేషన్, డబుల్ మ్యుటేషన్, డోస్, ఫస్ట్‌వేవ్, సెకండ్‌వేవ్, పాండమిక్.. ఇలా ఇంకా చాలా పదాలు మొట్టమొదటగా వార్తాసంస్థలకే చేరతాయి. వాటి ద్వారా టీవీ మాధ్యమాల నుంచి, పత్రికల నుంచి ప్రజలకు చేరతాయి. కానీ ఇలా ప్రతిరోజు వచ్చే ఇంగ్లీషుపదాలు అన్నింటిని ప్రజలకు బట్వాడా చేసే మాధ్యమాలు ప్రధానంగా టీవీ ఛానెళ్ళు. ఇవి తెలుగులో వార్తలు అందించాలని అనుకుంటే ఈ పదాలను ఎంతవరకు వీలైతే అంతవరకు తెలుగులోనికి అనువదించి వార్తలలో అందించాలి. కరోనా పదాన్ని అనువదించమనడం లేదు. జనవ్యవహారంలో ఎప్పుడో స్థిరపడిన పదాల గురించి మనం ఇక్కడ మాట్లాడడం లేదు, అలాంటి ఇంగ్లీషు పదాలను వాడవద్దని అనడం లేదు. కానీ కొత్తగా వస్తున్న సాంకేతికత, దానిచుట్టూ వచ్చిన పదాలను చాలావరకు అనువదించి ప్రజలకు అందించవచ్చు. తమిళం, కన్నడం, కొంతవరకు హిందీ ఈ పని చేస్తున్నాయి. తమిళ పత్రికలు అనువాదం విషయంలో అనుమానం వస్తే అక్కడి తమిళ భాషాసంస్థలను సంప్రదిస్తాయని తెలిసింది. హిందీ వారు కూడా కేంద్రప్రభుత్వం సంస్థ %జూు%ని సంప్రదించే అలవాటుందని తెలుస్తోంది. కాని తెలుగు ఛానెళ్లు ఈ పని చేయడం లేదు, అలాంటి అధికారిక సంస్థలూ లేవు. వీలైనంత వరకు తమ వద్దకు వచ్చిన ఇంగ్లీషు పదాలను అనువాదం చేసే ప్రయత్నం చేయకుండా యథాతథంగా జనాలమీదికి తోసేస్తున్నారు. జనం వాటిని స్వీకరించి వాడుతున్నారు. దీన్ని చూసి చక్రధర్ లాంటి విద్యావంతులే జనంలో వాడుకలో ఉన్నవాటిని ఛానెళ్ళు వాడుతున్నట్లు భ్రమపడుతున్నారు. ఇది సరికాదు. వారి అవగాహన తప్పు. ప్రతి తెలుగు ఛానల్, ప్రతి తెలుగు పత్రికకు ప్రధానమైన జీవన వనరు తెలుగు భాష. కాబట్టి భాష పట్ల ఛానళ్లకు, పత్రికలకు బాధ్యత ఉంది. ఆధునిక భాషావికాసంలో వీటి పాత్ర చాలా ఉంది. కొత్తగా అంతర్జాతీయ సమాజం నుంచి మనకు చేరే పదాలను వార్తలలో వీలైనంతవరకు తెలుగులో అనువదించి ప్రజలకు అందించవలసిన బాధ్యత, తద్వారా భాషావికాసానికి తోడ్పడవలసిన బాధ్యత ఛానళ్లకు, పత్రికలకు ఉంది. ప్రజల వ్యవహారంలో స్థిరపడిన ఇంగ్లీషు పదాలను ఇంకా ఇతర అన్యదేశ్యపదాలను వాడవద్దనే మూర?త్వం ఏ భాషావేత్తకూ లేదు. 'వెల్ కమ్ టు న్యూస్', 'షార్ట్‌బ్రేక్', 'వెల్‌కమ్ బ్యాక్', 'స్టేట్యూస్డ్' అని తెలుగు వార్తలు చెప్పే వారు జన వ్యవహారాన్ని చెబుతున్నారా? ఇలా అనమని జనం చెప్పారా? వీటికి తెలుగు పదాలు హాయిగా కొన్ని ఛానళ్ళు వాడుతున్నాయి కదా. ఇలా విచ్చలవిడిగా ఇంగ్లీషుపదాలు అవసరం లేని ప్రతిచోటా వాడడం, ఇదే ఫ్యాషన్ అనుకునేలా ప్రజలకు చెప్పడం, తప్పనిసరిగా వదిలివేయాలి. వార్తలలో ఘటనలు, విశేషాలు ఉన్నప్పుడు కాస్త భావస్ఫోరకంగా చెప్పవచ్చు. దాన్ని కాదనరు కానీ ఆ బాధను అంత విపరీతంగా నటించి చెప్పడం, కేకలు వేసినట్లు మాట్లాడడం, ఏదో తామే సంచలనాన్ని సృష్టిస్తున్నట్లు వార్తలను ప్రజల ముందుంచడం, వార్తావిశేషాల కార్యక్రమాలను రూపొందించడం వంటి పనులు టీఆర్పీ రేటింగ్‌కు ఉపయోగపడతాయి అని భావిస్తున్నారే కానీ, భాష పట్ల జరిగే నష్టాన్ని తెలుసుకోవడం లేదు. ఇక చక్రధర్ చేసిన గంగవ్వ ప్రస్తావన కొన్ని ఇతర అంశాలు అసందర్భాలు. అవగాహన లేకపోవడమే. పరిపాలనలో తెలుగు లేక చదువులోనూ తెలుగు లేకపోతే పది కోట్లమంది మాట్లాడే తెలుగు చచ్చిపోదు, నిజమే కానీ పది సంవత్సరాలలో తెలుగు చదవడం, రాయడం రాని తరం తయారవుతుంది. అప్పుడు తెలుగు పత్రికలు మూతపడవలసిందే. తెలుగు ఛానళ్ల ఉనికి కూడా ఎలా ఉంటుందో అవి ఆలోచించుకోవాలి. కాబట్టి తెలుగు భాష పట్ల ప్రభుత్వానికి, తెలుగు సమాజానికి బాధ్యత ఉన్నట్లే పత్రికల వారికి, దృశ్యమాధ్యమాల వారికి బాధ్యత ఉంది. దాన్ని ఛానెళ్ళు విస్మరించకూడదు. మేధావులు ఈ వాస్తవాలను గ్రహించాలి.



# టిడిపికి పూర్వ వైభవం కొరకు కృషి చేయాలి: నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపికి పూర్వ వైభవం కోసం టీడీపీ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-చార్జ్ డా??చదలవాడ అరవింద బాబు అన్నారు.మండలంలో గోగులపాడు గ్రామంలో ఆదివారం నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-చార్జ్ డా??చదలవాడ అరవింద బాబు పర్యటించారు.గ్రామానికి విచ్చేసిన ఆయనకు టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి విగ్రహావిష్కరణ వేడుకలలో పాల్గొన్నారు.గ్రామంలో జరిగిన వడ్లమూడి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి వేడుకలలో పాల్గొన్న డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గ్రామంలో టిడిపి విస్తరణకు అభివృద్ధికి వడ్లమూడి వెంకటేశ్వర్లు ఎంతో కృషి చేశారని అన్నారు.పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. దివంగత స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆధ్వర్యంలో గ్రామంలో పార్టీ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి వెంకటేశ్వర్లు ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ గ్రామంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి అధిక మెజారిటీ ఇచ్చి పూర్వవైభవం తీసుకురావటమే కోడెల వడ్లమూడి వెంకటేశ్వర్లుకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.వైసిపి అసమర్ధ పాలనకు విసుగు చెందిన ప్రజలు రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేస్తారని అన్నారు.తాను ఈ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా గెలుపొందుతానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత వెంకటేశ్వర్లు వర్ధంతి వేడుకలలో పాల్గొంటానని అన్నారు.అనంతరం వెంకటేశ్వర్లు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జోహార్ కోడెల జోహార్ వడ్లమూడి వెంకటేశ్వర్లు అరవింద బాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ టీడీపీ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి,మాజీ ఎంపీపీ మొండితోక రామారావు,టిడిపి నాయకులు ఇంటూరి ప్రసాదరావు,పొనుగోటి సాంబశివరావు,గరికపాటి తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవహక్కుల అవగాహన సంఘ నందిగామ డివిజన్ వైస్ చైర్మన్‌గా సూరవరపు మాధవరెడ్డి



కంచికచర్ల సెప్టెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం డివిజన్ వైస్ చైర్మన్గా సూరవరపు మాధవరెడ్డికి సి.బి.ఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ చేతుల మీదగా ఆదివా రం విజయవాడ లో జరిగిన ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం సభా కార్యక్రమము నందు ని యామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమము నం దు ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం జా తీయ చైర్మన్ కాసల కోనయ్య, తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాల చైర్మన్ పత్తిపాటి సురేష్, రీజినల్ చైర్మన్ లాల్ సాహెబ్, నియోజకవర్గ చైర్మన్ జిల్లే పల్లి బుజ్జి బాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి శ్రీనివాసరా వు, వర్కింగ్ చైర్మన్ కందుల వెంకట్రావు, కంచికచర్ల మండల చైర్మన్ వేమాల వెంకట్, ప్రధాన కార్యదర్శి ఒంటిపులి ప్రసాద్, బీసీ సెల్ చైర్మన్ సనిసేట్టి కొండల రావు, వింగ్ చైర్మన్ గద్దల మహేష్ తదితరులు పాల్గొ న్నారు.

### ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావుని మర్యాద పూర్వకంగా కలిసిన పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ పంగులూరు వెంకట్రావు



నందిగామ సెప్టెంబర్ 26 ప్రజా ప్రతినిధి:మునగ చర్ల మండల పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన పంగులూరి వెంకట్రావు శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పు ష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ పేరెంట్స్ క మిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన పంగులూ రి వెంకట్రావు కి , చైర్మన్ గా ఎన్నికైన తనూరి. అరుణ్ కు మిగతా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలు బాగుండాలని చింతలముని నల్లారెడ్డి స్వాములను దర్శించుకున్న రేఖగౌడ్





గోనెగండ్ల సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: గోనెగండ్ల మరియు అల్వాల గ్రామాలలో వెలసిన ఆది శ్రీ శ్రీ శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాల సంధర్భంగా దర్శనార్థం ఆదివారం రోజు జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ పాల్గొనగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా రేఖగౌడ్ మాట్లాడుతూ ప్రపంచాన్ని వణికించిన కరోనా దెబ్బకు ఏటా నిర్వహిస్తున్న ఎన్నో సంప్రదాయ ఉత్సవాలకు ప్రజలు దూరంగా ఉన్నారని అలాంటి భయానక వ్యాధులు ప్రబలకుండా ప్రజలు సుభిక్షంగా వుండాలని కోరారు, ఎన్నో మహిమలు కలిగిన స్వాముల వారు కొలిచిన వారికి కొంగు బంగారమై కోరికలు తిరుస్తూన్నందునే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు, అదేవున్ని చల్లని దీవెనలు ప్రజలపై ఎల్లవేళలా వుండాలని గోనెగండ్ల మండల ప్రజలకు దశమి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చేనేత వికాస విభాగపు రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా, మండల నాయకులు ఆల్వాల మునిస్వామి, మాలిక్, షబ్బీర్, ఖాసీం సాహెబ్, షఫీ, కృష్ణ, రవి కుమార్, మాబాష, మధు, ఖాజా,పాల్గొన్నారు,

## అత్యంత ఘనంగా కృష్ణ బలిజ సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం




చీరాల సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక అంబేద్కర్ భవన్ లో కృష్ణ బలిజ సంఘం చీరాల నియోజకవర్గం నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. చీరాల నియోజకవర్గం కృష్ణ బలిజ సంఘం వారి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి హాజరై, లతో కలిసి,నూతన కమిటీ సభ్యులతో,ప్రమాణస్వీకారం చేయించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కరణం వెంకటేష్ బాబు,రాష్ట్ర కృష్ణబలిజ మరియు పూసల డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గోల భవానీ మణికంఠ, దేవాంగ కార్పోరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర,మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్లు బొనిగల జైసన్ బాబు,శిఖాకొల్లి రామ సుబ్బులు, రాష్ట్రకృష్ణబలిజ సంఘం అధ్యక్షుడు కోలా అశోక్ కుమార్,రాష్ట్ర కృష్ణబలిజ సంఘ ప్రధాన కార్యదర్శి పాశం వెంకటేశ్వరావు, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల అనిల్,కీర్తి వెంకట్రావు,కంపా అరుణ్, గొట్టిపాటి ఎబునేజర్, మామిడాల రాములు, గుంటూరు ప్రభాకరరావు , చీమకుర్తి బాలకృష్ణ, యానాదిరావు, ఉల్లిపాయల సుబ్బయ్య,వార్డు ఇంఛార్జులు,రాష్ట్ర కృష్ణబలిజ సంఘం నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతి కొండలరావుకు శుభాకాంక్షలు తెలిపిన అబ్బయ్య చౌదరి




ఏలూరు, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్యచౌదరి ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ కొఠారు రామచంద్రరావు ఆశీస్సులతో, ZPTCగా ఏలూరు రూరల్ మండలం చరిత్రలో మొట్టమొదటిసారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నేడు ప్రమాణస్వీకారం చేసిన శ్రీమతి మండల సరస్వతి కొండలరావు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరియు శ్రీమతి మండల సరస్వతి కొండలరావు ఏలూరు రూరల్ మండలం వారి దంపతులకు వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు తేరా ఆనంద్ నాయకులు కూచిపూడి భాస్కర్(బాపన్నయ్య) మాదేపల్లి సర్పంచ్ కొరపాటి ప్రభుదేవా ఉప సర్పంచ్ ఏన్ రాధాకృష్ణ నాయకులు బొల్లిముంత రామ్మోహన్ రావు కొల్లేరు సంఘ నాయకులుఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లె ప్రసాద్ మూడు మండలాల జడ్పీటీసీలు ఏలూరు ఎంపీపీ పి శ్రీనివాసరాజు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు వారి అభిమానులు శ్రీమతి మండల సరస్వతి కొండలరావు దంపతులకు సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు....

## రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక మా నాయకుడి కుమారుడి మేద తప్పుడు ప్రచారం చేస్తే ఖబర్దార్: రాష్ట్ర కృష్ణ బలిజ పూసల డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి



పెనుగంచిప్రోలు సెప్టెంబర్26 (ప్రజాపాలనప్రతినిధి) జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకుమారుడు సామినేని వెంకట ప్రసాద్ మీద వచ్చిన తప్పుడు వార్తలను రాష్ట్ర కృష్ణ బలిజ పూసల డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి తీవ్రంగా ఖండించారు ఆమె మాట్లాడుతూ రాజకీయం ముసుగులో ఎదుటివారిపై నిందలు వేసి చేతులు కడుక్కోవడం పనికిమాలిన చర్య అని, ని త్యం ప్రజల్లో ఉంటూ వారితో మమేకమవుతూ ని యోజకవర్గ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్న శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ సామినేని ఉదయభాను మరియు వారి కుమారుని పై తప్పుడు ప్రచారం చేయడం, సరైన పద్ధతి కాదని, భానుని రాజ కీయంగా ఎదుర్కునే దమ్ము లేక, ఆయనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిని ప్రజలు అందరు గమని స్తున్నారని పేర్కొన్నారు అదేవిధంగా భానుకి ప్రజల్లో వస్తున్న అద్భుత స్పందన, ఆయన ఎదుగుదల చూ డలేని కొందరు ఓర్చుకోలేక ఇలాంటీ దిక్కుమాలిన ప నికిమాలిన చర్యలకు ఒడిగడుతున్నరని అన్నారు సామినేని కుటుంబం కడిగిన ముత్యం. ఎందుకంటే వాళ్ళు ఎన్నడూ తప్పు చేయరు. చేయనివ్వరు. త ప్పు చేసేవారిని ఉపేక్షించరు. అటువంటి కుటుంబంపై పసలేని ఆరోపణలు చేసి పబ్బం గడుపుకోవాలని చూడటం పిచ్చితనం. కానీ మీలాంటి దుర్మార్గులకు ఒకటే చెబుతున్నాం. మీకు దమ్ము, ధైర్యం, సిగ్గు,శరం, మానం, మర్యాద ఉంటే బహిరంగ చర్చకు రండి. గం జాయి తాగి ఎంజాయ్ చేసే మీరెక్కడా? నిత్యం ప్ర జా జీవితాన్ని గడుపుతున్న సామినేని కుటుంబం ఎక్క డ? మంచి చేస్తున్న ఉదయభానుని చూసి ఓర్వలేకపోతున్నా మీకు.. మిమ్మల్ని ప్రోత్సహించే లోఫర్ లీడర్లకు ఒకటే హెచ్చరిక వెధవ పనులు, పిచ్చి వేషా లు వేస్తూ మా నాయకుడు ఉదయభాను జోలికొస్తే స హించేది లేదన్నారు.





## 33 లక్షల 96 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: లిసి.ఎం.రిలీప్ ఫండ్ నుండి నరసరావుపేట నియోజకవర్గం లోని 48 మంది లబ్దిదారులకు 33 లక్షల 96 వేల రూపాయల చెక్కులు, 60 అడుగుల రోడ్డు లోని పార్టీ కార్యాలయం లో పంపిణీ చేసిన శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి . ఆదివారం పార్టీ కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేశారు .ఈ సందర్భముగా లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేస్తూ కరోనా కష్ట కాలంలో అనారోగ్యముతో ఇబ్బందులకు గురైన మాకు దయార్థ హృదయం తో ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఆర్థిక సహాయం అందించదానికి శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి విశేష కృషి చేసి మాకు ఇప్పించిన మేలు జీవితంలో మరువలేమని తెలియజేసారు.







## ఎంపిటిసి, జెడ్పిటిసిల విజయోత్సవ ర్యాలీ అనంతరం అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిటిసి,ఎంపీపీ ల అభినందన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ , వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్ ,షేక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆషాబేగం ఖాజావలి , రాష్ట్ర గ్రీనరీ డెవలప్మెంట్ డైరెక్టర్ చింతా కిరణ్ కుమార్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత పాల్ , రొంపిచర్ల మండల జెడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి , నరసరావుపేట పట్టణ జడ్పిటిసి పీ,చిట్టిబాబు , నర్సిరెడ్డి ,ఎంపీపీ మోరబోయిన సుబ్బాయమ్మ శ్రీనివాసరావు , రొంపిచర్ల ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ వెంకట్రావు , మరియు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ అభియాన్



కావలి సెప్టెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జయంతి ఉత్సవాల్లో సేవా సమర్పణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కావలి ఏరియా వైద్యశాలో స్వచ్ఛ అభియాన్ కార్యక్రమాన్ని , బీజేవైఎం కావలి పట్టణ అధ్యక్షులు ఆళ్ళ తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కావలి పట్టణ ఉపాధ్యక్షులు బండ్లమూడి వెంకటేశ్వర్లు, బీజేవైఎం కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవింద్ర, కావలి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కామినేని ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడు పెనుమత్స శ్రీనివాసరాజుకు శుభాకాంక్షలు

ఏలూరు సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా పెనుమత్స శ్రీనివాసరాజు ఏకగ్రీవంగా ఎన్నికయైన శుభ సందర్భంగా రూలర్ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు అధ్యక్షులు తేరా ఆనంద్ వైయస్ఆర్ సీపీ నాయకులు కూచిపూడి భాస్కర్ (బాపనయ్య )ఎంపీపీ పెనుమత్స శ్రీనివాస్ రాజు వారి టీం కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు..

## ప్రజలు సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే



ఏలూరు సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు కె అబ్బాయి చౌదరి ఏలూరు క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల దగ్గర నుంచి వినతులు స్వీకరిస్తున్న సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశిస్తున్నారు దెందులూరు శాసనసభ్యులు అబ్బయ్య చౌదరి.

## పీకల్లోతు కష్టాల్లో జామ రైతులు



విజయవాడ, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: జామ ధర ఏ మాత్రమూ గిట్టుబాటు కావడం లేదు. దీంతో, జామ రైతులు నష్టాల పాలై ప్రత్యామ్నాయ పంటల వైపు చూస్తున్నారు. బయట మార్కెట్లో కిలో జామ కాయలకు రూ.40కుపైగా ధర పలుకుతున్నా రైతుల నుంచి దళారులు రూ.3.50కు మించి కొనడం లేదు. కోత కూలి కూడా రాని పరిస్థితుల్లో కొందరు రైతులు కాయలను కోయకుండా చెట్లకే వదిలేస్తున్నారు. ఇంకొందరు తోటలను తొలగిస్తున్నారు. నూజివీడు, విస్సన్నపేట, ముసునూరు, ఆగిరిపల్లి, బాపులపాడు, గన్నవరం, అవనిగడ్డ, నాగాలయలంక, మైలవరం తదితర మండలాల్లో 35 వేల ఎకరాల్లో జామ తోటలు ఉన్నాయి. ఎరువులు, పురుగు మందులు, తెగుళ్ల మందులు, కలుపు తీతకు వంటి పనులకు ఏటా సగటున ఎకరానికి రూ.40 వేల చొప్పున పెట్టుబడి అవుతోంది. రెండు విడతలుగా ఎకరానికి పది టన్నులు దిగుబడులు వస్తాయి. టన్ను జామకు రైతులకు రూ.3,500కు మించి ధర లభించడం లేదు. పది టన్నులకు రూ.35 వేలు మాత్రమే వస్తోంది. ఎకరం ఒక్కంటికీ ఐదు వేల రూపాయల చొప్పున నష్టపోతున్నాడు. జిల్లాలో విజయవాడ, మచిలీపట్నం నగరాలతోపాటు గుడివాడ, నూజివీడు, పెడన, జగ్గయ్యపేట, కొండపల్లి, తాడిగడప మున్సిపాల్టీల్లోనూ, తిరువూరు, ఉయ్యూరు, నందిగామ నగర పంచాయతీల్లోనూ జామ కాయలు కిలో రూ.40కు, షాపింగ్ మాల్స్‌లో ఒక్కొక్క కాయను పది రూపాయలకు విక్రయిస్తున్నారు. రైతులకు మాత్రం గిట్టుబాటు ధర దక్కడం లేదు. దీంతో, కొందరు రైతులు ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి శ్రద్ధగా పెంచిన తోటలను తొలగిస్తున్నారు. ఎంకీ వీర్రాజు, యమర్తి తంగిడయ్య, గూడూరు సాంబశివరావు తమకు గొల్లపల్లి గ్రామంలోగల పది ఎకరాల్లోని జామ తోటలను తొలగించారు. నూజివీడు మండలం గొల్లపల్లికి చెందిన యలర్తి నర్సయ్య తన రెండెకరాల్లోని తోటలో, ఎం.వీర్రాజు తనకున్న మూడు ఎకరాల్లోని తోటలో కాయలను కోయకుండానే వదిలేశారు.. దీంతో, తోటల్లోనే కాయలు రాలిపోతున్నాయి. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇవే పరిస్థితులు ఉన్నాయి. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఉందని జామ రైతులు ఆవేదన చెందుతున్నారురాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు రెండు నెలల క్రితం నూజివీడు వచ్చిన సందర్భంలో ఈ సమస్యను ఆయన దృష్టికి జామ రైతులు తీసుకెళ్లారు. ఎపి అగ్రికల్చర్ మిషన్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డిని ఆయన ఇంటి వద్ద కలిసి వినతిపత్రం సమర్పించారు. నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావుకు పలుమార్లు విన్నవించారు. టన్ను రూ.15 వేలు ఇవ్వనిదే గిట్టబాటు కాదని తెలిపారు. పల్ప్ ఫ్యాక్టరీలతో మద్దతు ధర ఇప్పించాలని కోరారు. అయినా, ఫలితం లేకుండా పోయిందిమూడేళ్ల క్రితం టన్ను కాయలకు కంపెనీలు రూ.17 వేలు ఇచ్చాయి. లాభసాటిగా ఉంటుందని ఉన్న రెండెకరాల్లో జామ సాగు చేశా. రెండేళ్లు వ్యయ ప్రయాసకోర్చి పెంచితే తోట కాపుకు వచ్చింది. ఏటా రూ.40 వేలు పెట్టుబడి పెడితే పది టన్నులు దిగుబడులు వస్తాయి. నా తోట కాపుకొచ్చినప్పటి నుంచి ఒక్కసారి కూడా గిట్టుబాటు ధర రాలేదు. ప్రస్తుతం టన్ను కాయలను రూ.3,500కు అడుగుతున్నారు. కోత కూలి కూడా రాదని కాయలు కోయకుండానే వదిలేశాను.

# టీడీపీ నేత చెప్పుకొనే చోట మోట నేత పట్టాభి రామ్ ఇచ్చిన ప్రెస్ మీట్ లో పలికిన అవాస్తవాలు ప్రజలు గమనిస్తున్నారు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి:టీ డీపీ నేతగా గడిచిన ఈ రెండెళ్ళు నుంచి టీడీపీ కి నా యకులు కరువై చిల్లర ఇచ్చి పెట్టుకున్న పేటీయం బ్యాచ్ నుంచి పుట్టుకు వచ్చిన పట్టాభి రామ్ అనే వ్య క్తి తన భజన ఛానెల్స్ ను అడ్డు పెట్టుకుని నా మీద,నా కుటుంబం మీద బురద చల్లె ప్రయత్నం చేస్తే పరిణా మాలు చాలా తీవ్రంగా ఉంటాయి నిన్న సోషల్ మీడి యాలో కొంతమంది టీడీపీ సోషల్ మీడియాలో డ బ్బులు కోసం పనిచేసే బ్యాచ్ తో గంజాయి లో నా పె ద్ద కుమారుడు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ఉ న్నాడని చెప్పారు అది కాస్తా వికటించి మా కుమా రుడు స్థానిక స్టేషన్ లో కేసు పెట్టి అసలు నిజం నిగ్గ తేల్చాలని డిమాండ్ చేయగానే,ఇప్పుడు నా చిన్న కు మారుడు ప్రశాంత్ బాబు పేరు తో ఇప్పుడు ఎక్కడో విజయవాడలో టీడీపీ విసిరే ఎంగిలి మెత్తుకులు ఎ త్తుకుని రాజకీయాలు నడిపే నీవు బయటకు వచ్చి జగ్గయ్యపేటలో రాజకీయాలు మీద విమర్శలు చేస్తున్నారు సిగ్గు ఉండాలి పట్టాభి, నీకు దమ్ముంటే దై ర్యం ఉంటే నీవు నా మీద, నా కుటుంబ సభ్యుల మీ ద చేసిన ఆరోపణలు నిరూపించాలి ఎటువంటి ఆధా రాలు లేకుండా ఎటువంటి సాక్ష్యాలు చూపించకుండా భవిష్య వాని పలికినట్లు నీకుతోచిన రీతిలో నోరు ఉం ది కదా అని ఇష్టం వచ్చినట్లు వాగితే ఖబడ్దార్ జాగ్ర త్త, మీ జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు ని చూసి గర్వపడుతున్నారా? సిగ్గు ఉండాలి ఆ మా ట అనడానికి అసలు జాతీయ స్థాయిలో మీ పార్టీ కి గుర్తింపు లేదని జాతీయ ఎన్నికల కమిషన్ ప్రకటిస్తే ఈరోజు మీ జాతీయ నేతను చూసి మీరు గర్వపడు తున్నారా?? రాజకీయాలలో ఎదుగుదల చూసి మీ చంద్రబాబు నాయుడు చేసిన హత్య లు,దారుణాలు నిన్న కాక మొన్న వచ్చిన బిస్కెట్ గాడివి నీకు తెలి యకపోయిన సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నా కు తెలుసు! కీ.శే స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా గారు పెట్టిన కాపు నాడు మీటింగ్ కి వచ్చిన ప్రజాకర్ష ణ చూసి పేదల కోసం ధర్నా చేస్తున్న ఆయనను చం పిన చరిత్ర ఎవ్వరిది, సీని నటుడు చిరంజీవి పార్టీ పె డితే ఆయన వ్యక్తిగత జీవితం గురించి, చివరకు ఆ యన ఇంటి ఆడబిడ్డ గురించి భజన ఛానల్స్ ద్వారా దుష్ప్రచారం చేసింది ఎవ్వడు ఈరోజు నా రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక కేవలం సోషల్ మీడియా లో వచ్చిన వార్తలను ఊగిపోతూ ప్రెస్ మీట్ ముందు మాట్లాడినంత మాత్రాన అవ్వని నిజాలు అయిపోవు ఏదో రకంగా మీడియాలో కనబడాలనే నీ మీడియా పిచ్చి తగ్గించుకోవాలి నా మీద, నా కుటుంబ సభ్యు లు మీద నీవు చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు నేను సిద్ధం దమ్ము,దైర్యం ఉంటే నీవు రాగలవా?పిచ్చి కారు కూతలు కూస్తే పరిమాణాలు చాలా తీవ్రంగా ఉంటాయి రాజకీయ విమర్శలు చేస్తే హుందాగా ఉండాలి కానీ నీ స్థాయి మరచి చోట మాటలు మహిళలు మీద మాట్లాడినంత మాత్రనా నీవు నాయకుడిగా ఎ దగలేవని గుర్తుంచుకొని ప్రవర్తించు, రాష్ట్రంలో రాజ కీయాలు చేయడానికి నాయకులు కరువై విమర్శలు చేయడానికి ఎటువంటి అవకాశం లేకపోవడంతో ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితి లో రాష్ట్రంలో డ్రగ్స్ స్మగ్లింగ్ అంటూనినాదం అందుకున్నారు ,గౌరవనీ యు లు డిజిపి గౌతమ్ సవాంగ్ కి విన్నవించేది ఏమన గా రాష్ట్రంలో డ్రగ్స్ పేరు తో అరాచకం చేయాలని ఏదో సిక్రెట్ లోగుట్టు తో టీడీపీ పార్టీ కుట్రలు చేస్తున్నారు దాని తిప్పి కొట్టి రాష్ట్ర ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్య త మనపై ఉందని ఎటువంటి ఆధారాలను చూపకుం డా లేని పోనీ విమర్శలు చేస్తున్న వారిపై తగిన చర్య లు తీసుకోవాలని కోరుతున్నాం తప్పకుండా పట్టాభి లాంటి పేటీయం బ్యాచ్ కి తగిన గుణపాఠం చెప్పా లని అన్నారు.

# డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి 9 ఫిర్యాదులు

### నరసరావుపేట ఆర్‌టీసి డిఎం అబ్దుల్ సలాం



నరసరావుపేట,సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట డిపో మేనేజర్ చే డయల్ యువర్ డి.యం. కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఆదివారం నరసరావుపేట డిపో మేనేజర్ అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో డయల్ యువర్ డి.యం కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో మొత్తం 9 ఫిర్యాదులు రావటం జరిగినది.

మొదటిగా గౌరీ 998398869, నరసరావుపేట వారు నరసరావుపేట డిపో నుండి హైదరాబాద్ కి అన్నీ సూపర్ లగ్జరీ సర్వీసులే ఉన్నాయి. సూపర్ లగ్జరీ సర్వీసు చార్జి ఎక్కువగా ఉండుట వలన ఎక్స్ ప్రెస్ సర్వీసు గానీ, అల్ట్రా డీలక్స్ సర్వీసు కానీ ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. వారి సూచనను పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిశీలించబడునని సమాధానం చెప్పటం జరిగినది. రెండవది పట్టాభిరాం, 9014042248, నరసరావుపేట వారు నర్సరావుపేట డిపోనుండి చీరాలకి ఎక్స్ప్రెస్ సర్వీసులు ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు.వారి సూచనను పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిశీలించబడునని సమాధానం చెప్పటం జరిగినది. మూడవది ఎన్.శ్రీనివాసకుమార్, 9866552571, ముప్పాళ్ళ వారు ముప్పాళ్లకు ఉదయం 05.30 గంటలకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. వారి సూచనను పరిశీలించబడునని సమాధానం చెప్పటం జరిగినది. నాలుగవది...ఆంజనేయులు, 9849492210 పిడుగురాళ్ళ వారు నరసరావుపేట డిపోనుండి పిడుగురాళ్ల డిపోకు 21.30 గంటలకు బస్సు ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు.వారి సూచనను పిడుగురాళ్ళ డిపో మేనేజర్ వారి దృష్టికి తీసుకొని వెళ్లి ఏర్పాటు చేయబడునని సమాధానం చెప్పటం జరిగినది. 5. యస్.బి.సైదా, 9398609677, ముప్పాళ్ళ వారు ముప్పాళ్ళకు 21.30గం.లకు ట్రిప్పు అడిగియున్నారు.

వారి సూచనను పరిశీలించబడునని సమాధానం చెప్పటం జరిగినది.

6. శ్రీ సాయికుమార్, 9908553339, నరసరావుపేట వారు నరసరావుపేట బస్టాండ్ లో బైక్స్ (%దీఅఎవం%) పార్కింగ్ ఏర్పాటుకు పార్కింగ్ స్టాండ్ ఏర్పాటు చెయ్యవలసినదిగా కోరియున్నారు.

నరసరావుపేట బస్టాండ్ లో ప్రస్తుతం ఉన్న సైకిల్ స్టాండ్ ను కాంట్రాక్టర్ ముందుగా క్లోజ్ చేసుకున్నారు. త్వరలో కొత్త సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయబడునని తెలియజేయడమైనది.

7. డి.కోటయ్య, 9949398435, కుంకలగుంట వారు నరసరావుపేట నుండి చేజర్లకు ప్రస్తుతం ఉన్న నాలుగు ట్రిప్పులకు అదనంగా మరో ట్రిప్పు పెంచవలసిందిగా కోరియున్నారు.

ప్రస్తుతం బొమ్మరాజుపల్లెకు వెళ్లు బస్సు వయా చేజర్లకు నాలుగు(4) ట్రిప్పులు ప్రస్తుతం కలవు. దానికి అదనంగా ట్రిప్పును పరిశీలించ బడునని తెలియజేయడమైనది.

8. నాగేంద్ర బాబు, 7730048641, చాకలికుంట వారు నరసరావుపేట డిపో నుండి చాకలి కుంటకి వెళ్లు 15.30 గంటల బస్సు సమయంను 15.45 గంటలకు ఏర్పాటు చేయవలసిందిగా కోరియున్నారు.

వారి అభ్యర్ధనను అంగీకరించినట్లుగా తెలియజేయడమైనది.

9. రమేష్ నాయక్, 9963154852, చాకలికుంట వారు నరసరావుపేట డిపో నుండి చాకలి కుంటకి వెళ్లు 15.30 గంటల బస్సు సమయంను 15.45 గంటలకు ఏర్పాటు చేయవలసిందిగా కోరియున్నారు.

వారి అభ్యర్ధనను కూడా అంగీకరించినట్లుగా తెలియజేయడమైనది.

## మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్



కారంపూడి, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నరసరావుపేట పట్టణానికి చెందిన మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్స్ కారసాని శ్రీనివాసరెడ్డి. సూరా ప్రదీప్ కుమార్ రెడ్డి మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు పట్టణ మరియు మండల పరిధిలోని దాదాపు 800 మంది వరకు ప్రజలు ఈ మెడికల్ క్యాంప్ లో పాల్గొన్నారు మెదడు నరాలు స్పెషలిస్ట్ గా పేరొందిన మహాత్మా గాంధీ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెడికల్ క్యాంపు కు వందలాది మంది ప్రజలు వచ్చిన





సందర్భంగా వారికి పట్టణ మరియు మండల పరిధిలోని నాయకుల ఆధ్వర్యంలో వారికి భోజన సదుపాయం నిర్వహించారు ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు కి విచ్చేసిన డాక్టర్స్ కారసాని శ్రీనివాసరెడ్డి సూరా ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలు పట్టణాలకు మరియు మెరుగైన వైద్యానికి కూడా నోచుకోని వారి కోసమే ఈ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించామని ప్రతి ఒక్కరు తమ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఉద్దేశంతోనే ప్రజల వద్దకే మెరుగైన వైద్యాన్ని తీసుకెళ్లాలి అనే నినాదంతో ముందుకు వెళ్తున్న మాకు ఎంతగానో సహకరించిన ప్రభుత్వ విప్ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు వారి సోదరులు వెంకట్రామిరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా కారంపూడి పట్టణ మరియు మండల పరిధిలోని నాయకులు అధికారులుకూడా తమకి ఎంతగానో సహాయ సహకారాలు అందించారని వారందరికీ కూడా మేము మా ఆస్పత్రి సిబ్బంది.తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల పరిధిలోని అధికారులు నాయకులు పాల్గొన్నారు అనంతరం ఉచిత మెడికల్ క్యాంపు లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అన్ని టెస్టుల తో పాటు దానికి తగిన మెడిసిన్ కూడా ఉచితంగా అందజేసిన డాక్టర్ గారికి మరియు వారి సిబ్బంది కి కారంపూడి పట్టణ మరియు మండల నాయకుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు ఎంతో బిజీ షెడ్యూలు గా ఉండే సిబ్బంది మరియు డాక్టర్స్ ప్రజల కోసం ఇంత శ్రమ తీసుకొని పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చిన వారికి తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కారంపూడి పట్టణ మరియు మండల పరిధిలోని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ అక్బర్ కారంపూడి సర్పంచి ప్రమీలబాయి తేజ నాయక్ ఎంపీటీసీ సభ్యులు యువ నాయకులు షేక్ అరిఫ్.అశం శ్రీనివాస్ రెడ్డి. రబ్బానీ.చల్లా ప్రసాద్ .తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు సుముచిత స్థానం పిట్టలవానిపాలెం ఎంపీపీ షేక్ బాజీ



చందోలు (పిట్టలవానిపాలెం) సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ముస్లిం మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటూ రాజకీయాలలో మైనార్టీలకు సుమచిత స్థానం కల్పించిన ఘనత డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కే దక్కుతుందని పిట్టలవానిపాలెం ఎంపీపీ షేక్ బాజీ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చందోలు వైసీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో మైనారిటీలకు ఇచ్చిన మాట ప్రకారం కులాలకు అతీతంగా ఎంపీపీ పదవి కేటాయించడం సంతోషకర విషయమన్నారు.ఎంపీటీసీ ఎన్నికలలో వైసీపీ జండా రెపరెపలాడించిన ఘనత డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కే దక్కుతుందన్నారు.రాష్ట్రంలోని బాపట్ల నియోజకవర్గాన్ని ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఘనత కోనకే దక్కుతుందన్నారు.అంతే కాకుండా ఒక క్రమశిక్షణతో నడిచే అభ్యర్థులును ఎంపిక చేసి విజయ దుందుభి మోగించి నాయకుడు అంటే ఇలా ఉండాలి అని నూతన రాజకీయ రంగ ప్రవేశం చేసిన వారికి ఒక స్ఫూర్తి ప్రదాత కోనా అని కొనియాడారు.సుమారు 38 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్రలో ఛందోలు గ్రామంలో మైనారిటీకి ఎంపీపీ పీఠం కట్టబెట్టడం చరిత్రలోనే సువర్ణ అక్షరాలుతో లిఖించదగ్గ అంశమన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర రహదారుల డైరెక్టర్ హుస్సేన్, ఛందోలు సెగ్మెంట్ – 2ఎంపీటీసీ కరిమున్నిసా, సెగ్మెంట్ – 3 ఎంపీటీసీ విజయరాజు, విశ్రాంత ఉపాధ్యాయులు సయ్యద్ అహ్మద్, నాయకులు గోవతోటి విజయ్,మునీర్, కోటి రెడ్డి, తదితరులు పాల్గొని గెలిచిన అభ్యర్థులుకి అభినందనలు తెలిపి కోన రఘుపతికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.








# దేశములోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలలో ఒకటిగా గుర్తింపు పొందిన సెయింట్ ఆన్స్ కాలేజ్

## ఆంధ్రప్రదేశ్ లోని ఇంజినీరింగ్ కళాశాలలలో 2021 సం.నకు గాను, బెస్ట్ ఇంజినీరింగ్ కళాశాలగా ఎంపిక

చీరాల, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో, బెస్ట్ ఇంజనీరింగ్ కళాశాలగా గుర్తింపు పొందిన, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల, సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ గ్రోత్ అండ్ రీసెర్చ్, (సి.ఇ.జి.ఆర్.) న్యూఢిల్లి వారిచే, ఆంధ్రప్రదేశ్‌లోని ఇంజినీరింగ్ కళాశాలలలో 2021 సం.నకు గాను, బెస్ట్ ఇంజినీరింగ్ కళాశాలగా ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ గ్రోత్ అండ్ రీసెర్చ్, న్యూడిల్లి విద్యా సంస్థలలో నూతన అవిష్కరణలు, నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్య, ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలను దృష్టిలో ఉంచుతాం, విద్యార్థులకు విద్యను అందజేసే విద్యాసంస్థలను ఎంపిక చేసి, వాటికి అవార్డులను ప్రధానం చేస్తుంది. ఈ సం. సెప్టెంబర్ 7వ తారీఖున జరిగిన రాష్ట్రీయ శిక్షా గౌరవ్ పురస్కార్ కార్యక్రమములో, బెస్ట్ ఇంజినీరింగ్ కళాశాల అవార్డును సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలకు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ అవార్డును కళాశాల సాదించటం, ఎంతో గర్వకారణముగా ఉందని తెలియజేశారు. ఈ అవార్డు కళాశాల కిరీటములో మరో కలికితురాయి కాగలదని తెలిపారు.

– కళాశాల కిరీటములో మరో కలికితురాయి

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల 2001లో స్థాపించబడి, ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లి వారి గుర్తింపు మరియు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటి, కాకినాడ వారి శాశ్వతగుర్తింపు, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎక్రిడిటేషన్ వారిచే 3 సార్లు గుర్తింపు, నాక్ వారిచే 2 సార్లు 'ఎ' గ్రేడ్ గుర్తింపు, యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ వారిచే 2 (యఫ్) మరియు 12(బి) ద్వారా గుర్తింపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ద్వారా 'ఎ' గ్రేడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్ ద్వారా శాశ్వత గుర్తింపు, టైమ్స్ ఆఫ్ ఇండియా, సి.ఇ.జి.ఆర్.సంస్థల సర్వేద్వారా, భారత దేశములోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు.

– అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా రు.25 కోట్ల ఖర్చుతో, 6 ల్యాబరేటరీలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా, సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ టెక్నికల్ స్కిల్ డెవలప్మెంట్ ను కళాశాలలో ఏర్పాటు చేయుటమైనది. అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా రు.25 కోట్ల ఖర్చుతో, 6 ల్యాబరేటరీలు కళాశాలలో ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ చీరాల, గ్రామీణ విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన, ఇంజనీరింగ్ విద్యను అందజేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు విద్యను అందజేయుటలో, అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ, బి.టెక్ నందు 9 స్పెషలైజేషన్స్ (సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, మరియు డేటా సైన్స్ కోర్సులను విద్యార్థులకు అందజేస్తున్నది.

– యం.బి.ఎ, యం.సి.ఎ.,యం.టెక్ వంటి ఉన్నత విద్యా కోర్సులు

యం.బి.ఎ, యం.సి.ఎ.,యం.టెక్ వంటి ఉన్నత విద్యాకోర్సులను విద్యార్థులకు కూడా అందజేస్తున్నట్లు తెలియజేశారు. అన్ని బ్రాంచీలవారికి ఉన్నత విద్యార్హతలతో కూడిన అధ్యాపక బృందం, ఉన్నత ప్రమాణాలతో – కూడిన అత్యంత ఆధునిక ల్యాబోరేటరీలను విద్యార్థులకు అందజేయటము జరిగినదని తెలిపారు. ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవటం ద్వారా విద్యార్థులు ఉన్నత ఉద్యోగ అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. కళాశాలలో జాతీయ మరియు అంతర్జాయ సదస్సులను నిర్వహించటం ద్వారా, విద్యార్థులకు పరిశ్రమలలోని ఆధునిక టెక్నాలజీలపై, సరియైన అవగాహన పెంపొందించుకొనటానికి తోడ్పడుతుందని తెలిపారు.

– ప్రతిభావంతులైన విద్యార్థులకు, స్కాలర్షిప్‌లను ఇచ్చి ప్రోత్సహిస్తున్న కళాశాలయాజమాన్యము

ప్రతిభావంతులైన విద్యార్థులకు, కళాశాలయాజమాన్యము స్కాలర్షిప్‌లను ఇచ్చి ప్రోత్సహిస్తున్న దని, కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలోని ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్, కెరీర్ గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ ద్వారా, విద్యా ర్థులకు సరియైన కెరియర్‌ను ఎంచు కోవటంలో సహాయం పడుతుంది మరియు సరియైన ప్రణాళిక ద్వారా మాక్‌ఇంటర్వ్యూలు, గ్రూప్ డిస్కషన్స్.. కమ్యూనికేషన్ స్కిట్ ప్రజెంటేషన్ స్కిల్స్, కెరియర్ ప్లానింగ్ వంటి విషయాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది. సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ గ్రోత్ అండ్ రీసెర్చ్, న్యూఢిల్లి ద్వారా 2021 సం.నకు బెస్ట్ ఇంజినీరింగ్ కళాశాలగా అవార్డును పొందిన సందర్భముగా వివిధ విభాగాధిపతు లు, అధ్యాపకులు, మరియు విద్యార్థి ని విద్యార్థులు, కళాశాల మేనేజ్ మెంట్‌కు అభినందనలు తెలియజేశారు.



## నిత్యాన్నదాన పథకానికి 25వేల పదహారు రూపాయలు విరాళం

జగ్గయ్యపేట26సెప్టెంబర్(ప్రజాపాలనప్రతినిధి) : తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్తానము నందు జరుగుచున్న నిత్యా న్నదాన పదకమునకు లింగగూడెం వాస్తవ్యులు కీర్తిశేషులు శ్రీమతి మురుకుట్ల అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్ధం వారి భర్త శ్రీ మురుకుట్ల వెంకటనరసయ్య రూ.251 16/- లు విరాళముగా అందజేసియున్నారు వారికి ఆలయ సిబ్బంది శ్రీ స్వామి వారి ప్రసాదములు మరి యు శేషవస్త్రములు అందజేసియున్నారని ఆల య సహాయకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎన్ ఎస్ చక్రధరరావు వారు తెలిపియున్నారు.

## మహిళలపై మృగాళ్ళ దాడులపై రౌండ్ టేబుల్ సమావేశం: ఉమెన్స్ ఫోర్స్



కావలి సెప్టెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి :మహిళలపై మృగాళ్ల దాడులపై రౌండ్ టెబుల్ సమావేశం ఉమెన్స్ ఫోర్స్ కన్వీనర్ , సి.శారద అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ మీట్ లో కోకన్వీనర్. మాధవీలత, సెక్రటరీ జి.అమరజ్యోతి, జాయింట్ సెక్రటరీ యస్. ప్రభావతిసభ్యులు ప్రసన్న, కల్యాణి, రమ, లక్ష్మి, సుజాత, షాన్ బీబీ , చవేరా వెంకట్రామయ్య, కావలి వాయిస్ ఆఫ్ ముస్లిమ్స్ మొగల్ సలీం పాల్గొని తమ విలువైన అభిప్రాయాలు తెలియజేశారు. వ్యక్తి– కుటుంబం– విద్యాలయం– సమాజం– సంస్కృతి– ప్రభుత్వవ్యవస్థసమిష్టిగా కారణమౌతాయనీ, తల్లితండ్రుల పెంపకంలో ఆడ మగ తేడాలేకుండా మెళుకువలతో పెంచాలని, విద్యాలయాలలో చదువుతోపాటు నైతిక సామాజిక జీవిత విలువలు బోధించేందుకు ప్రత్యేక అవకాశం తీసుకోవాలనీ, కుటుంబాలలో వృధ్దులుఉంటే నేర్పే విలువలే వేరని, వస్త్రధారణ సినిమాలను చూసి అనుకరించడం సంస్కృతిని తప్పి ప్రవర్తించడం, పొరుగింట్లో ఏమి జరుగుతున్నదో పట్టించుకోనితనం పెరగడం, సమాజంలో ప్రేక్షక సంస్కృతి చోటు చేసుకుని జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలనే స్పృహ లేకపోవడం, మద్యపానం, మత్తుపదార్థాల విచ్చలవిడి వాడకం వాటిపై ప్రభుత్వ నిఘా– నియంత్రణ లేమి పెద్ద గా లేదు అని అన్నారు. నేరాలు–ఘోరాలు జరిగాక నిందితులను పట్టుకోవడం– శిక్షించడంలో ' రాజకీయ పార్టీ నేతల ప్రమేయం మరించతగా అడ్డు వస్తున్నదన్నారు. కావలి తస్లిమాబాను

కేసు 2003 లో జరిగితే ఇంతవరకు నేరస్థులపై ఏ చర్యలూ తీసుకోకపోవడం పెద్ద ఉదాహరణ అన్నారు. పోలీసులు రాజకీయ నాయకులు చెప్పినట్లు కాక తమ విద్యుక్తధర్మాన్ని నెరవేర్చాలన్నారు. పోలీస్ స్టేషన్ కు కుటుంబ సమస్యల మీద వస్తే కాళ్ళిరగ్గొట్టి పంపుతానని ఒక కేసు విషయంలో రూరల్ యస్ ఐ ప్రభాకర్ చెప్పడాన్ని గుర్తు చేశారు. మరోకేసులో 2 టౌన్ లో ఫ్రండ్లీ పోలీస్ కి వ్యతిరేకంగా బాధిత మహిళను నిల్చొనబెట్టి, రాజకీయ నేతలను అనవసర గౌరవాన్నిచ్చి కూర్చోబెట్టిన విషయాన్ని తప్పుపట్టారు . ఇలాగైతే బాధిత మహిళలు పోలీస్ స్టేషన్ గడప తొక్కరన్నారు. ఫోర్న్ సైట్ మద్యం మత్తుపదార్థాల పై గట్టి నిఘా పెట్టి నిషేధిస్తే రేపిస్టులు తగ్గవచ్చునీ , కఠిన శిక్షలు తక్షణం విధిస్తేసత్వర శిక్షల అమలుకు సుప్రీంకోర్టు శ్రద్ధ తీసుకోవాలనీ, బహిరంగ తక్షణ శిక్షలు అమలు పరచాలేగానీ, ఎన్కౌంటర్లు ,ఆత్మహత్యలుగ చిత్రీకరణలు మృగాళ్ళ దాడులను ఆపవన్నారు. ఇకనైనా వ్యక్తి ,కుటుంబం, విద్యాలయం, సమాజం, సంస్కృతి లకు విలువనిస్తూ ప్రజలు సహకారంతో నిలబడి ప్రభుత్వ వ్యవస్థల పనితీరును ప్రశ్నిస్తూ సమైక్యంగా చర్చలు సమావేశాలు అవగాహనా సదస్సులతో సామాజిక బాధ్యతను తీసుకుంటేగానీ మహిళలపై పెరుగుతున్న మృగాళ్ళదాడులను నిరోధించలేమని .కావలి ఉమెన్ ఫోర్స్.

# ఐదు రోజుల పసికందు కిడ్నాప్ కేసును 22గంటల్లోనే ఛేదించిన కృష్ణాజిల్లా పోలీసులు

**మహిళల, చిన్నారుల భద్రతకు కృష్ణా జిల్లా పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం:జిల్లా ఎస్పీ**

**అంతర్జాతీయ కూతుళ్ల దినోత్సవం సందర్భంగా కిడ్నాప్ కు గురైన పసికందును తల్లి ఒడికి చేర్చిన కృష్ణా జిల్లా పోలీసులు**

**ఫిర్యాదు అందిన వెంటనే 22 గంటల్లోనే తమ బిడ్డను క్షేమంగా అప్పగించినందుకు కృష్ణా జిల్లా పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేసిన తల్లిదండ్రులు**

**ఈ కేసును ఎంతో చాకచక్యంగా చేదించిన సిబ్బందికి నగదు రివార్డ్ లను అందచేసిన జిల్లా ఎస్పీ**




కృష్ణాజిల్లా మచిలీపట్నం సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: పొత్తిళ్లలో ఉన్న పసికందును, కన్ను మూసి తెరిచేలోపు అపహరించి, తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చిన కిడ్నాప్ కేసు ను అతి తక్కువ సమయంలోనే కృష్ణా జిల్లా పోలీసులు చేధించి ఆ బిడ్డను తల్లి ఒడిలోకి చేర్చారు. కిడ్నాప్ కేసును 22 గంటల్లోనే చేదించగా, ఈరోజు ఆ కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ గారు విలేకరుల సమావేశం నిర్వహించి, కేసు పూర్వాపరాలను వివరించారు.

కేసు వివరాలు

సెప్టెంబర్ 25 వ తేదీ మధ్యాహ్నం 1:30 నిమిషాలకు గవర్నమెంట్ ఆసుపత్రి నందు పెదపారుపూడి చెందిన సొంగ ఏసోబు సొంగ ఇందుజ కు జన్మించిన ఐదు రోజుల ఆడశిశువు అపహరణకు గురైందని ఫిర్యాదు రాగా, ఆ ఫిర్యాదు అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ గారికి సమాచారం అందించారు. ఆ సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ గారు బందరు డీఎస్పీ మాసూం భాషా గారు, సిసిఎస్ డిఎస్పి మురళీ కృష్ణ గారి ఆధ్వర్యంలో 12 బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పసికందు అపహరణను గూర్చి సరిహద్దు చెక్ పోస్ట్ ల ను అప్రమత్తం చేసి, ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసేలా ఆదేశాలు జారీ చేసినారు. అంతేకాక సీసీ కెమెరాల ద్వారా ఉన్న వీడియో ఫుటేజ్ ను సేకరించేందుకు ప్రత్యేకంగా టెక్నికల్ టీం ఏర్పాటు చేసి ప్రతి ఒక్క వీడియో ఫుటేజ్ ను సేకరించి ఆ వీడియో ఫుటేజ్ ను జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ వాట్సఅప్ గ్రూపులో, మహిళా పోలీసుల, వాలంటీర్ల వాట్సప్ గ్రూపు లోనూ ఇతర జిల్లాలకు సంబంధించిన వాట్సాప్ గ్రూపు లోనూ, ఇతర జిల్లాల పోలీసు అధికారులకు చేరేలా ఫార్వర్డ్ చేశారు. ఇలా ప్రతి ఒక్క గ్రూపులో, సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ ఐన వీడియోను చూసి కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు శిరీష అక్కడ వాలంటీర్ల గ్రూపులో షేర్ చేయగా, మునిపెడ గ్రామానికి చెందిన వాలంటీర్ శిరీష ఆ వీడియో ఫుటేజ్లో ఉన్న ఆమెను గుర్తు పట్టి ఆమె కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామానికి చెందిన మందపాటి మేరీ అని గుర్తించి,ఆ సమాచారాన్ని మహిళా పోలీసు ద్వారా ఎస్ఐ గారికి చేరవేసింది. కృత్తివెన్ను ఎస్ఐ గారి ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న బందరు డిఎస్పీ గారు ఒక బృందంతో ఆ ప్రాంతానికి వెళ్లి, ఆమెకు ఏమాత్రం అనుమానం రాకుండా అత్యంత సున్నితమైన ఈ కేసును చాకచక్యంగా వ్యవహరించి, ఆ పసి కందుకు ఎలాంటి హానీ జరగకుండా క్షేమంగా తీసుకువచ్చి తల్లి ఒడికి చేర్చారు.

నిందితురాలి వివరాలు.

మందపాటి మేరీ వారం రోజుల క్రితం గర్భస్రావం కాగా ఆ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా, వైద్య పరీక్షల నిమిత్తం అని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళింది. అక్కడఆ పసికందు తల్లితో తన భర్త తరపు బంధువు అని సాయంత్రం వరకు మాట మాట కలిపింది. ఆరోగ్య శ్రీ లో అప్డేట్ చేయించడానికి అని తల్లి బయటికి వెళ్ళగానే అదే అదునుగా భావించి ఆ పసికందును అపహరించి ఎవరికీ అనుమానం రాకుండా ఆస్పత్రి బయటకు వచ్చి, ఆటో ఎక్కి బస్టాండ్ కి చేరుకొని, బస్టాండ్ నుండి బంటుమిల్లి బస్సు ఎక్కి, బంటుమిల్లి నుండి ఆమె గ్రామానికి చేరుకుని ఆడబిడ్డ తన బిడ్డగా అందరికీ చెప్పి నమ్మించింది.

ఈ కేసును అత్యంత తక్కువ సమయంలోనే ఛేదించి, ఆ పసికందుకు ఎలాంటి హాని లేకుండా, అంతర్జాతీయ కూతుళ్ల దినోత్సవం రోజు క్షేమంగా వారి తల్లిదండ్రుల చెంతకు చర్చి ఆ తల్లిదండ్రులలో ఎంతో ఆనందం నింపారు. తమ బిడ్డను క్షేమంగా అప్పగించినందుకు ఆ కుటుంబ సభ్యులంతా జిల్లా పోలీసు శాఖకు, ఎస్పీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కేసును గూర్చి ఎస్పీ గారు మాట్లాడుతూ కేసు నమోదైన తరువాత ఈ కేసును చాలెంజ్గా స్వీకరించామని, బందరు డిఎస్ పి సి సి ఎస్ డి ఎస్ పి గారి ఆధ్వర్యంలో ముగ్గురు సిసిఎస్ ఇన్స్పెక్టర్స్, ఆర్ పేట చిలకలపూడి, బందర్ రూరల్, ఇనకుదురు ఇన్స్పెక్టర్ల తో కలిసి 12 బృందాలను ఏర్పాటు చేసి ఇరవై రెండు గంటల్లోనే సురక్షితంగా ఐదు రోజుల పసికందును వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చడం జరిగిందని, మేరీ అనే మహిళ వారికి ఆడబిడ్డ పై ఉన్న మక్కువతో ఇలాంటి పనికి పాల్పడిందని, ఈ కేసును అత్యంత తక్కువ సమయంలోనే ఛేదించడానికి సహకరించిన ప్రతి ఒక్క పోలీసు అధికారికి, సిబ్బందికి పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు. ఈ కేసును ఛేదించడం లో కృషి చేసిన సిబ్బందికి నగదు రివార్డులను అందజేశారు. అలాగే ఆ పసిబిడ్డను వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చడానికి ప్రముఖ పాత్ర పోషించిన మహిళా పోలీస్ శిరీష ను, వాలంటీర్ శిరీషను ఎస్పీ గారు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. విలేఖర్ల సమావేశంలో స్పెషల్ బ్రాంచి డిఎస్పి ధర్మేంద్ర గారు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నిలబడడానికి దారేదీ..?

విజయవాడ, సెప్టెంబరు 26, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజాసమస్యలు ఎక్కడుంటే వామపక్షాలు అక్కడ ఉంటాయి. ప్రజల వెంట నిరంతరం పయనిస్తుంటాయి. అదే ఆ పార్టీలకు ప్లస్ పాయింట్. బలమైన క్యాడర్ ఉన్న వామపక్ష పార్టీలు ఇప్పుడు ఏపీలో క్రాస్ రోడ్స్ లో ఉన్నాయి. ఎటూ వెళ్లలేని పరిస్థితిని కొని తెచ్చుకున్నాయి. ఒంటరిగా పోటీ చేసే పరిస్థితి ఆ పార్టీలు ఏనాడో కోల్పోయాయి. దీంతో వచ్చే ఎన్నికలకు ఎవరితో కలసి నడుద్దామనుకున్నా వారికి దారి దొరకడం లేదు. వామపక్ష పార్టీలు దశాబ్దకాలం క్రితం వరకూ కొంత రాజకీయాలను శాసించాయి. అయితే రాష్ట్ర విభజన జరిగిన తర్వాత సీపీఐ, సీపీఎంలు మరింత క్షీణించాయి. తమకు పట్టున్న ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో సయితం ఇప్పుడు ప్రభావం చూపే అవకాశం కన్పించడం లేదు. వామపక్ష భావాజాలాన్ని నమ్మి రాజకీయాల్లోకి వచ్చే వారి సంఖ్య ఇటీవల కాలంలో చాలా తక్కువయింది. ఉన్న క్యాడర్ కూడా తమ బతుకు పోరాటం కోసం ఇతర పార్టీలను ఆశ్రయిస్తున్నాయిఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే 2019 ఎన్నికల్లో వామపక్షాలు జనసేనతో కలసి నడిచాయి. ఒక్క సీటును కూడా సాధించుకోలేకపోయాయి. రెండు ఎన్నికల్లో అసెంబ్లీలో ప్రాతినిధ్యాన్ని దక్కించుకోలేకపోయాయి. బీజేపీతో ఆ పార్టీ కలసి నడవదు. చంద్రబాబుతో ప్రయాణం కొనసాగించే అవకాశాలు కొట్టిపారేయలేం. కానీ చంద్రబాబు బీజేపీతో సఖ్యత కోసం ప్రయత్నిస్తున్నారు. బీజేపీ కాదన్నా జనసేనతోనయినా ప్రయాణించాలన్న అభిప్రాయంతో ఉన్నారు.



# భామలంతా మరీ ఔట్ డేటెడ్ ఏంటి బంగార్రాజు?



కింగ్ నాగార్జున సరసన కథానాయికలు అనగానే ఎప్పటికప్పుడు ట్రెండీ బ్యూటీస్ ని బరిలో దించేవారు. కానీ ఇప్పుడు అలా లేదు. ఆయన నటిస్తున్న క్రేజీ సినిమా బంగార్రాజు కోసం ముగ్గురు ఔట్ డేటెడ్ బ్యూటీస్ ని బరిలో దించేయడం అభిమానుల్లో హాట్ టాపిక్ అయ్యింది. సోగ్గాడే చిన్ని నాయనా లో నటించిన రమ్యకృష్ణ ఇందులో భార్య పాత్రలో కనిపిస్తారు. నాగ చైతన్య సరసన కృతి శెట్టి నాయిక. కానీ రసికుడు అయిన బంగార్రాజుతో రొమాన్స్ చేసేందుకు చాలా మంది భామలు అవసరం. దానికోసం వెతగ్గా.. ముగ్గురు సీనియర్ బ్యూటీలను ఓకే చేశారని తెలిసింది. ఆ ముగ్గురు ఎవరు? అంటే.. రంభ– ఊర్వసి – మేనక అని పిలుచుకునే ఈ మూడు పాత్రల కోసం హీరోయిన్ వేదిక.. దూకుడు ఫేమ్ ఐటమ్ గర్ల్ మీనాక్షి దీక్షిత్ .. బెంగాలీ బ్యూటీ దర్శన బానిక్ లను ఎంచుకున్నారట. చిన్న పాత్రలే అయినా ఈ ముగ్గురు నటించిన రెండు పాటలు హైలైట్ కానున్నాయని తెలిసింది. అయితే వేదిక ఇప్పటికే తెలుగులో ఫేడవుట్ బ్యూటీ.. మీనాక్షి అప్పట్లో ఒకటీ అరా సినిమాల్లో మాత్రమే కనిపించి మాయమైంది. బానిక్ పెద్దగా తెలియనే తెలీదు. అయితే ఈ భామలకు నటన డ్యాన్సుల పరంగా మాంచి గ్రిప్ ఉంది. బహుశా అందుకే స్పెషల్ పాత్రల కోసం బరిలో దించారని ఒక సెక్షన్ ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయినా కింగ్ అంటే దూకుడైన లేటెస్ట్ భామలను బరిలో దించాలి కానీ.. అంటూ కొందరు ఫ్యాన్స్ నిరాశను వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ్ కృష్ణ కురసాల ఆద్యంతం రక్తి కట్టించే రొమాంటిక్ మాస్ ఎంటర్ టైనర్ ని తెరకెక్కించనున్నారు. ఇందులో ప్రతి ఫ్రేమ్ లోనూ కలర్ ఫుల్ సన్నివేశాలు రక్తి కట్టిస్తాయి.

# బ్యాచిలర్ మరో కొత్త రిలీజ్ తేదీ ప్రకటన




అఖిల్ అక్కినేని – పూజా హెగ్డే జంటగా నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ టాలీవుడ్ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటి. ఈ సినిమా ప్రోమోలు– పోస్టర్లు– టీజర్ ప్రేక్షకులలో గొప్ప ఆసక్తి ఉత్సుకతని రేకెత్తించాయి. ఇంతకుముందు రిలీజ్ తేదీని ప్రకటిస్తూ మేకర్స్ పోస్టర్ ను షేర్ చేసారు. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రాన్ని 8 అక్టోబర్ 2021 న థియేటర్లలో విడుదల చేస్తామని ఇటీవల ప్రకటించారు. కానీ ఇప్పుడు తేదీ మారింది. మరో కొత్త తేదీతో ముద్రించిన పోస్టర్ ని తాజాగా బ్యాచిలర్ టీమ్ రిలీజ్ చేసింది. ఎలిజిబుల్ బ్యాచిలర్ వచ్చేది అక్టోబర్ 15న మాత్రమే అనేది దీని సారాంశం. ఈ దసరాకి కుటుంబ సమేతంగా థియేటర్లకు వచ్చి ఆనందించదగిన చిత్రమిదని చిత్రబృందం ప్రకటించింది. చాలా మంది అర్హతగల బ్యాచిలర్ లు ఇప్పుడు థియేటర్ల వైపు వెళ్లే ఛాన్సుంది. కొత్త పోస్టర్ లో అఖిల్ – పూజ ప్లేన్ లో వెళుతూ విషెస్ చెప్పుకుంటూ ప్రకాశవంతమైన చిరునవ్వుతో కనిపిస్తున్నారు. పూజాతో అఖిల్ రొమాన్స్ మరో లెవల్లో వర్కవుట్ చేస్తున్నారని తొలి నుంచి పోస్టర్లు టీజర్లు వెల్లడించాయి. తాజాగా రిలీజ్ తేదీని ప్రకటించేశారు కాబట్టి మునుముందు మరిన్ని బ్యాచిలర్ గ్లింప్స్ ని బరిలో దించుతారనే అర్థమవుతోంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రీకరణ చాలా కాలం క్రితం ముగిసింది కానీ మహమ్మారి కారణంగా విడుదల ఆలస్యం అయింది. కరోనావైరస్ మొదటి .. రెండవ వేవ్ కారణంగా ఈ చిత్రం రెండుసార్లు వాయిదా పడింది. మొదట జనవరి 21 న రిలీజ్ అన్నారు. ఆపై జూన్ 19 న వస్తుందన్నారు. తర్వాత అక్టోబర్ 8న అన్నారు. కానీ మూడు సార్లు వాయిదా పడింది. ఇప్పుడు మరో కొత్త విడుదల తేదీని ప్రకటించారు. అక్కినేని అభిమానులు ఈసారి సినిమా చూడాలని ఆశతో ఎదురుచూస్తున్నారు. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించారు. అతను ఏడు సంవత్సరాల తర్వాత తెలుగు సినిమాకి తిరిగి వస్తున్నారు. ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుండగా.. నేహా శెట్టి ఓ కీలక పాత్రలో కనిపించనుంది. కొత్త తరహా ప్రేమ కథగా రూపొందిన ఈ చిత్రాన్ని జిఎ 2 పిక్చర్స్ నిర్మిస్తోంది. అల్లు అరవింద్ సమర్పణలో బన్నివాసు– వాసువర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గోపి సుందర్ స్వరాలు సమకూర్చారు.

# రౌడీ లైగర్ నుంచి సర్ ప్రైజింగ్ అప్ డేట్

రౌడీ స్టార్.. టాలీవుడ్ సెన్సేషన్ విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం లైగర్. వెర్సటైల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ హీరోయిన్ అనన్య పాండే తెలుగు తెరకు పరిచయం అవుతోంది. పూరి కనెక్ట్స్ .. ధర్మా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ పూరి జగన్నాథ్ ...చార్మీలతో కలిసి కరణ్ జోహార్.. అపూర్వ మెహతా సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ముంబైలో కీలక సన్నివేశాలతో పాటు పలు ఛేజింగ్ దృశ్యాలని తెరకెక్కించిన పూరి ఆ తరువాత కోవిడ్ కారణంగా షూటింగ్ కి బ్రేకేశారు. ఇటీవలే మళ్లీ షూటింగ్ స్టార్ట్ చేశారు. రమ్యకృష్ణ.. రోణిత్ రాయ్.. మకరంద్ దేశ్ పాండే.. అబ్దుల్ ఖాదిర్ అమీన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విజయ్ దేవరకొండ బాక్సర్ గా నటిస్తున్న ఈ మూవీనితో విజయ్ దేవరకొండ బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి మరో సర్ ప్రైజింగ్ అప్ డేట్ రాబోతోంది. ఈ నెల 27న సాయంత్రం 4 గంటలకు ఈ మూవీ నుంచి స్ట్రైకింగ్ అనౌన్స్ మెంట్ ని మేకర్స్ ప్రకటించబోతున్నారు. ఇందుకు సంబంధించిన ప్రకటనని తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. టీజర్ ని రిలీజ్ చేయబోతున్నారా? లేక మరో సర్ ప్రైజ్ అప్ డేట్ ఏదైనా చెప్పబోతున్నారా అన్నది విజయ్ దేవరకొండ అభిమానులతో పాటు సామాన్య ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.




# తలైవి కి ఓటీటీలోనూ తిప్పలేనా?



బాలీవుడ్ నటి కంగనా రనౌత్ నటించిన తలైవి ఇటీవలే థియేటర్లో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. రిలీజ్ అయి రెండు వారాలు గడిచిపోవడంతో గత రాత్రే సినిమా హిందీ వెర్షన్ నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ కూడా మొదలైంది. ఇక తెలుగు..తమిళ్ వెర్షన్ ఓటీటీ రైట్స్ అమెజాన్ ప్రైమ్ దక్కించుకుంది. అయితే ఈ ప్లాట్ ఫాం పై ఇంకా స్ట్రీమింగ్ కి రాలేదు. ఈ నేపథ్యంలో తలైవి కి ఓటీటీలోనూ ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే తలైవి పైరసీ జరిగింది. కొన్ని వెబ్ సైట్స్ లో ప్రింట్ లు వైరల్ అవుతున్నాయి. ఇక నెట్ ఫ్లిక్స్ హిందీ వెర్షన్ వచ్చేస్తే చాలా మంది ఆడియన్స్ ముందుగా అందులోనే చూస్తారు. అలాగే హెచ్ డీ ప్రింట్ కూడా బయటకు వచ్చే అవకాశం ఉంది. ఆ రకంగా చూస్తే తెలుగు..తమిళ్ వెర్షన్ రైట్స్ దక్కించుకున్న అమెజాన్ ప్రైమ్ కి ఇది భారీ నష్టమని అంటున్నారు. అయితే అమెజాన్ ప్రైమ్ లెక్కలు మరోలా కనిపిస్తున్నాయి. నెట్ ఫ్లిక్స్ లో వీక్షించాలంటే కాస్ట్ ఎక్కువ. అదే ఆమెజాన్ లో తక్కువ ధరకే తలైవి అందుబాటులో ఉంటుంది. పైగా నెట్ ఫ్లిక్స్ కన్నా ఆమెజాన్ కే సౌత్ లో ఎక్కు మంది సబ్ స్క్రైబర్లు ఉన్నారు అన్న ధీమా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. పైగా ఇది తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత కథ కాబట్టి ఇక్కడ ఆడియన్స్ ఎక్కువగా కనెక్ట్ అవుతుందని..నెట్ ఫ్లిక్స్ కన్నా అమెజాన్ ప్రైమ్ స్ట్రీమింగ్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని ట్రేడ్ సైతం అంచనా వేస్తోంది. ఇలా ఎవరి క్యాలుక్లేషన్స్ వాళ్లకి ఉన్నాయి. ఇక థియేటర్లో తలైవి పెద్ద ఎత్తున రిలీజ్ కాని సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో థియేటర్లు పూర్తి స్థాయిలో తెరుచుకోకపోవడంతో అరకొరకగానే రిలీజ్ అయింది. దీంతో కంగనా ఉద్దవ్ ఠాక్రే ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన సంగతి తెలిసిందే. తలైవి చిత్రానికి ఎ.ఎల్ విజయ్ దర్శకత్వం వహించారు. కోలీవుడ్ సహా టాలీవుడ్ లోనూ ఈ చిత్రం అంత ఇంపాక్ట్ చూపించలేకపోయింది.

# షాహిద్ కపూర్ “జెర్సీ” విడుదల కి డేట్ ఫిక్స్!



తెలుగు సినీ పరిశ్రమలో సూపర్ హిట్ సాధించిన జెర్సీ చిత్రాన్ని బాలీవుడ్ లో రీమేక్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. టాలీవుడ్ లో నాని హీరోగా నటించారు. ఈ చిత్రం లో నాని పాత్ర లో బాలీవుడ్ లో షాహిద్ కపూర్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి గౌతమ్ తున్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన విడుదల తేది పై చిత్ర యూనిట్ ఒక క్లారిటీ ఇవ్వడం జరిగింది. తాజాగా ఈ చిత్రాన్ని డిసెంబర్ 31 వ తేదీన విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. షాహిద్ కపూర్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం లో మృణల్ ఠాకూర్, పంకజ్ కపూర్ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అల్లు అరవింద్, సూర్య దేవర నాగ వంశీ, దిల్ రాజు, అమన్ గిల్ లు ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్, దిల్ రాజు ప్రొడక్షన్స్ మరియు సితార ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సచేత్ పరంపర ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.

# తన మదర్ ని ఫ్రేమ్ లో అలా చూసి షాకైన కీర్తి

మహానటిగా అభిమానుల గుండెల్లో నిలిచిన కీర్తి.. ప్రముఖ మలయాళ నటి మేనక కుమార్తె అన్న సంగతి తెలిసిందే. తన మాతృమూర్తితో అరుదైన ఫోటోగ్రాఫ్ లను కీర్తి ఇంతకుముందు చాలాసార్లు సోషల్ మీడియాల్లో షేర్ చేసింది. ఇప్పుడు మరో అరుదైన ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసింది. కీర్తి సురేష్ ఇన్ స్టా వేదికగా ఓ ఫోటోను తన అభిమానులతో పంచుకుంది. కీర్తి తల్లి మేనక నటించిన మలయాళ క్రైమ్ థ్రిల్లర్ %--%భ్రమమ్%--%లో ఫోటోగ్రాఫ్ అది. అమెజాన్ ప్రైమ్ వీడియోస్ లో భ్రమమ్ స్ట్రీమింగ్ అవుతోంది. కీర్తి తన తల్లిగారి అందమైన ఫోటోని ఆశ్చర్యంగా చూస్తోంది. మా..! మీరు చభ్రమలోకంలో ఎలా ముగించారు? అన్న వ్యాఖ్యను ఈ ఫోటోకి జోడించింది కీర్తి. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ను కూడా ట్యాగ్ చేస్తూ.. నేను దీన్ని సరిగ్గా చూస్తున్నానా? అక్టోబర్ 7 న అమెజాన్ ప్రైమ్ వీడియోలో భ్రమమ్ ప్రీమియర్ ల వరకు అభిమానులు వేచి ఉండాలి.. అని వ్యాఖ్యానించారు. భ్రమమ్ అనేది పాపులర్ బాలీవుడ్ క్రైమ్ థ్రిల్లర్ అంధాధున్ కి అధికారిక రీమేక్. ఈ చిత్రంలో రాశి ఖన్నా ఒక కథానాయిక. దీనికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రవి కె చంద్రన్ దర్శకత్వం వహించారు.




తల్లి మేనక పాత్రలో మహానటి

మహానటి తర్వాత కీర్తి సురేష్ కోలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. సర్కార్ వారి పాట మినహా తెలుగులో పెద్ద హీరోలతో సినిమాలేవీ లేవు. అయితే కోలీవుడ్ లో మాత్రం వచ్చిన ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదు. హీరోయిన్ గా అవకాశాలు అందుకుంటూనే సోలోగానూ సత్తాచాటే ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో అమ్మడికి ఓ అరుదైన అవకాశం లభించింది. తల్లి మేనక నటించిన నెట్రికన్ సినిమాలో తల్లి పాత్రను పోషించే అవకాశం కీర్తికి దక్కింది. కన్నడలో మేనక నాటి క్లాసిక్ హీరోయిన్లలలో ఒకరు. తల్లి వారసత్వాన్ని పుణికి పుచ్చుకునే కీర్తి తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. లక్కీగా ఇప్పుడు తల్లి నటించిన చిత్రంలోనే నటించే అవకాశం వరించింది. నేట్రికన్ సీక్వెల్ చేయాలన్నది ధనుష్ డ్రీమ్. ఇటీవలే ఆ విషయాన్ని బహిర్గతం చేసాడు. ఇందులో హీరోగా నటించింది సూపర్ స్టార్ రజనీకాంత్. అంటే ధనుష్ మామ అన్న మాట. ఇప్పుడు మామ నటించిన పాత్రలోనే అల్లుడు నటించడం..అటు తల్లి నటించిన పాత్రలో తనయ నటించడం యాధృచ్ఛికంగా జరుగుతోంది. ధనుష్–కీర్తి సురేష్ గతంలో రైల్ సినిమాలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. ఇక నెట్రికన్ సీక్వెల్ దర్శకుడు ఎవరు? నిర్మాత ఎవరు? అన్న వివరాలు తెలియాల్సి ఉంది. ధనుష్ డ్రీమ్ ప్రాజెక్ట్ కాబట్టి అతనే నిర్మాతగా వ్యవరించనున్నారని కోలీవుడ్ వర్గాల సమాచారం.

నయన్ నేత్రికన్ వేరు..!

ఇక నేత్రికన్ పేరుతో ఇటీవలే నయనతార ప్రధాన పాత్రలో ఓ కొరియన్ సినిమా రీమైకై విడుదలైన సంగతి తెలిసిందే. నయన్ నేత్రికన్ కథాంశం ఆసక్తికరం. కొందరు అమ్మాయిలు అబ్బాయిల సమూహం నగరం నడిబొడ్డున బాగా పాపులరైన పబ్లో పార్టీ చేసుకుంటుంది. గ్యాంగ్ లోని అబ్బాయిలలో ఒకరు కొకైన్ ని స్వీకరించి.. ఆదిత్యను ప్రయత్నించమని బలవంతం చేస్తాడు. ఆదిత్య నిరాకరిస్తాడు. అతనికి తన సోదరి దుర్గా అక్క (నయనతార) నుండి నిరంతర కాల్ లు వస్తున్నాయని చెబుతాడు. ఓ ఎంక్వయిరీలో పబ్ నుంచి తిరుగు ప్రయాణంలో వారు కారు ప్రమాదానికి గురవుతారు. ఈ ప్రమాదంలో ఆదిత్య చనిపోగా దుర్గ కంటిచూపు కోల్పోతుంది. కంటిచూపు కోల్పోయిన దుర్గ సాహసాలు ఎలాంటివి అన్నదే సినిమా. దర్శకుడు మిలింద్ రావు సంఘర్షణ నేపథ్యంలో ఆద్యంతం అద్భుతంగా తెరకెక్కించారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com